# ప్రజా తపన

prajathapana.com

News that matters




పవిత్రత లోపించిన ఆలోచన, అపవిత్రమైన కార్యంతో సమానమైనదే. కోరికల్ని అదుపు చేస్తే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చు. లైంగిక శక్తిని ఆధ్యాత్మిక మార్గంలోకి మరల్చండి.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 52 శుక్రవారం 07 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## నేషన్ ఫస్ట్... అదే నినాదం..అదే అజెండా

**ప్రజా తపన, న్యూఢిల్లీ:**

బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు ప్రధాని నరేంద్ర మోదీ. దేశం కోసం రాత్రి, పగలు అన్న తేడా లేకుండా పార్టీ పని చేస్తోందని ప్రశంసించారు. భారతీయ జనతా పార్టీని భరత మాతకు, దేశ రాజ్యాంగానికి అంకితం చేసినట్టు వెల్లడించారు. ఇదే సమయంలో హనుమాన్ జయంతి గురించీ ప్రస్తావించారు. హనుమంతుడిలాగానే భారత్...తన బలాన్ని తాను తెలుసుకుని ముందుకెళ్తోందని అన్నారు. “హనుమంతుడిలాగానే ఇవాళ భారత్ తన బలాన్ని తాను తెలుసుకుంది. అవినీతిపై పోరాటం చేయడంలో బీజేపీకి హనుమంతుడే స్ఫూర్తి. ఆయన స్ఫూర్తితోనే శాంతి భద్రతలను కాపాడగలుగుతున్నాం. హనుమాన్ జీవితాన్ని ఓ సారి పరిశీలించండి. ఎంత కష్టమొచ్చినా సరే నేను చేయగలను అని ఆయన గట్టిగా నమ్మారు. అదే ఆయనకు అన్ని విజయాలు తెచ్చి పెట్టింది. మా పార్టీ, పార్టీ కార్యకర్తలు నిత్యం ఆయన నుంచి స్ఫూర్తి పొందుతూనే ఉంటారు. ఆయన బోధనలను అనుసరిస్తారు. సముద్రమంత సవాళ్లెన్నో భారత్‌కు ఎదురవుతున్నా... మన దేశం అన్నింటినీ తట్టుకుని నిలబడగలిగింది. ఈ హనుమాన్ జయంతి రోజున మీ అందరికీ ఆయన ఆశీస్సులు అందాలని కోరుకుంటున్నాను”

**- ప్రధాని నరేంద్ర మోదీ**



ఇదే సమావేశంలో జమ్ముకశ్మీర్ విషయమూ ప్రస్తావించారు ప్రధాని. బీజేపీ తీసుకుంటున్న సంచలన నిర్ణయాలను చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారంటూ ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు చేశారు. “ఏదో ఓ రోజు ఆర్టికల్ 370 అనేది చరిత్రలో కలిసిపోతుందని వాళ్లు (ప్రతిపక్షాలు) ఊహించలేదు. బీజేపీ తీసుకునే ఇలాంటి గొప్ప నిర్ణయాలు చూసి వాళ్లకు కడుపు మంటగా ఉంది. ఈ నిస్సహాయ స్థితిలో నన్ను టార్గెట్ చేశారు. మోదీ మీ గొయ్యి తవ్వుతున్నాం

(మిగతా 2లో)



## పెన్షన్ లాగానే... ఫ్యామిలీ డాక్టర్

**గుంటూరు:**

రాష్ట్రంలో పేద ప్రజలకు 24 గంటలు వైద్యం ఉచితంగా అందాలనే ఉద్దేశంతో ఏపీలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లుగా సీఎం జగన్ చెప్పారు. దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ కాన్సెప్ట్ దేశ చరిత్రలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం జగన్ ఆకాంక్షించారు. ఏపీలో ‘ఫ్యామిలీ డాక్టర్’ విధానాన్ని సీఎం జగన్ గురువారం ప్రారంభించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం వేదికగా ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయని చెప్పారు.

(మిగతా 2లో)

## 8న హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

### సికింద్రాబాద్-తిరుపతి వందే భారత్ రైల్ ను ప్రారంబించనున్న ప్రధాని

**హైదరాబాద్ :**

ఈ నెల 8న హైదరాబాద్?కు ప్రధాని మోదీరానున్నారు. శనివారం ఉదయం 11.30గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ ఎయిర్?పోర్ట్?కువచ్చిన తర్వాత ప్రధాని 11.35 గంటలకు బేగంపేట్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11.45 నిమిషాలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కుచేరుకోనున్నారు. సికింద్రాబాద్-తిరుపతి వందే భారత్



రైల్ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా.. మోదీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా..రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వస్తారా లేదా అనేది రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం కేసీఆర్ కుఆహ్వానం పంపినట్లు తెలిపారు. కాగా, ఇప్పటికే తెలంగాణలో మోదీ పర్యటించినప్పుడల్లా కేసీఆర్ దూరంగా ఉంటున్నారు. మోదీ పర్యటనలో ప్రతిసారి సీఎం రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రికి స్వాగతం పలికే సాంప్రదాయాన్ని

(మిగతా 2లో)

## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం



**తిరుపతి**

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి

(మిగతా 2లో)



## రిజర్వు బ్యాంక్ రెపో రేటులో మార్పు లేదు

**ప్రజా తపన, న్యూఢిల్లీ:**

భారతీయ రిజర్వు బ్యాంక్ రెపో రేటులో మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. గత ఏడాది మే నెల నుంచి ఆరుసార్లు రెపో రేటును పెంచిన నేపథ్యంలో తాజాగా మానెటరీ పాలసి కమిటీ సమావేశంలో ఈ రేటును యథాతథంగా ఉంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇది 6.5 శాతంగా కొనసాగుతుందని చెప్పారు. పరిస్థితినిబట్టి తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని నిర్ణయించినట్లు చెప్పారు.
ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం ఆర్బీఐ గత ఏడాది మే నెల నుంచి ఆరుసార్లు రెపో రేటును పెంచుతూ వచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5.2 శాతం ఉండవచ్చునని ఆర్బీఐ అంచనా వేసింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 5.1 శాతం ఉంటుందని అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో

(మిగతా 2లో)

## పద్మ పురస్కారాల ప్రదానోత్సవ వేళ అరుదైన ఘటన



**ప్రజా తపన, న్యూఢిల్లీ:**

రాష్ట్రప్రతిభవన్‌లోపద్మ పురస్కారాల ప్రదానోత్సవ వేళ ఊహించని ఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా పద్మశ్రీ అవార్డ్ అందుకున్న షా రషీద్ అహ్మద్ ఖదారీతన మనసులోని మాటను నేరుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తనకు పద్మశ్రీ రాలేదని, మోదీ ప్రభుత్వం వచ్చాక తనకిక పద్మ అవార్డు రానే రాదనుకున్నానని ఆయన చెప్పారు. అయితే మోదీ తన అంచనాలు తప్పని నిరూపించారని షా రషీద్ అహ్మద్ ఖదారీ చెప్పారు. తనకు పద్మ అవార్డు బహూకరించినందుకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పద్మ అవార్డులు అందుకున్నవారిని ప్రధాని మోదీ అభినందిస్తున్నసమయంలో ఈ ఘటన జరిగింది. షా రషీద్ అహ్మద్ ఖదారీ మాట్లాడుతున్నంత సేపూ ఓపికగా విన్న ప్రధాని తర్వాత నవ్వుతూ ఆయన్ను అభినందించి వెళ్లారు. బిద్రీ ఆర్ట్‌లోఅనేక కొత్త డిజైన్లు సృష్టించినందుకు షా రషీద్ అహ్మద్ ఖదారీకి పద్మశ్రీ దక్కింది.అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులు బహూకరించారు. సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు

(మిగతా 2లో)

# నేషన్ ఫస్ట్... అదే నినాదం..అదే అజెండా

(మొదటిపేజీ తరువాయి)

అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాళ్లది బాద్‌షాహీ భావజాలం. వెనకబడిన వర్గాలను, పేదలను దారుణంగా అవమానించారు" సామాజికంగా అంతరాలు తొలగిపోవాలన్న ఉద్దేశంతోనే అందరికీ ఉచిత రేషన్ అందిస్తున్నట్టు చెప్పారు ప్రధాని మోదీ. పీఎమ్ అన్న యోజన పథకం ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ లభిస్తోందని వెల్లడించారు. వీటితో పాటు జన్ ధన్ యోజన లాంటి ఇతర ప్రభుత్వ పథకాలూ వాళ్లకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయని అన్నారు. "మాది నేషన్ ఫస్ట్ నినాదం. మాకు దేశమే ముఖ్యం. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే సిద్ధాంతాన్ని నమ్మిన పార్టీ మాది" - ప్రధాని నరేంద్ర మోదీమరి కొద్ది రోజుల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. మూడోసారి కూడా బీజేపీ అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టిస్తుందని బీజేపీ సీనియర్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# 8న హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ విస్మరిస్తున్నారని బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. దీంతో మరోసారి బీఆర్ఎస్, బీజేపీల మధ్య ప్రోటోకాల్ రగడ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నెల ప్రధాని పర్యటలో షెడ్యూల్ ప్రకారం కేసీఆర్ కు కొద్దీ సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. శనివారం హైదరాబాద్?కు భారత ప్రధాని పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. మోదీ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడడానికి 7నిమిషాల పాటు సమయం ఇచ్చినట్లు తెలుస్తోంది. 12.30గంల నుంచి 12.37నిమిషాల వరకు సీఎం కేసీఆర్?కు ప్రసంగానికి టైమ్ కేటాయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అసలు ప్రధాని మోదీ పర్యటనలో కేసీఆర్ హాజరవుతారా లేదా అనేది మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. చూడాలి మోదీ పర్యటనకు సీఎం హాజరవుతారా చివరకు ఏదైనా కారణం చెప్పి డ్రాప్ అవుతారా అనేది ఇప్పుడు కీలకంగా మారింది.

# రిజర్వు బ్యాంక్ రెపో రేటులో మార్పు లేదు

(మొదటిపేజీ తరువాయి)

ద్రవ్యోల్బణాన్ని సాధారణ స్థితికి తీసుకురావడంపై దృష్టిపెట్టినట్లు గవర్నర్ దాస్ తెలిపారు. చెప్పుకోదగ్గ స్థాయిలో ద్రవ్యోల్బణం తగ్గే వరకు దానిపై పోరాటం కొనసాగు తుందన్నారు. ఒపో రేటు అంటే బ్యాంకులకు ఆర్బీఐ ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు. దీనిలో మార్పులవల్ల బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు ప్రభావితమవుతాయి. ఈఎంఐలలో హెచ్చుతగ్గులు వస్తాయి.బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సిస్టమ్ మన దేశంలో ఆరోగ్యవంతంగానే ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు ఒత్తిళ్ళను తట్టుకునే విధంగా ఉన్నట్లు చెప్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7 శాతం వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే.

# పద్మ పురస్కారాల ప్రధానోత్సవ వేళ అరుదైన ఘటన

(మొదటిపేజీ తరువాయి)

ములాయంసింగ్ యాదవ్‌కు మరణానంతరం ప్రకటించిన పద్మవిభూషణ్ అవార్డును ఆయన తనయుడు అఖిలేష్ యాదవ్ అందుకున్నారు. ఆధ్యాత్మిక రంగంలో సేవలకుగాను చిన్నజీయర్? స్వామికి పద్మభూషణ్ అవార్డు బహూకరించారు. సామాజిక సేవలో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధామూర్తి పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో మిల్లెట్ మ్యాన్ ఖాదర్?వలీ, కళారంగంలో సేవలకు గాను సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, విజ్ఞానరంగంలో ప్రొఫెసర్ నాగప్ప గణేష్, విజ్ఞానరంగంలో అబ్బారెడ్డి రాజేశ్వర్?రెడ్డి, కళారంగంలో రవీనా టాండన్ పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు.ద్మ అవార్డులు అందుకున్న వారందరికీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా విందు ఏర్పాటు చేశారు. అవార్డులు అందుకున్నవారితోనూ, వారి కుటుంబ సభ్యులతోనూ షా ముచ్చటించారు.

# 98.44 శాతం హామీలను పూర్తి చేసాం

**సదుం:**

రాష్ట్ర ప్రజల అభివృద్ధి, వారి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికు రెండు కళ్ళు అని రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు

గురువారం నాడు 3 వ విడత వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమ లబ్ధిని మహిళలకు అందించడంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం నందు సమావేశం ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్, తంబళ్ళపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి, టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల అభివృద్ధి , సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని, ఇచ్చిన హామీలను 98.44 శాతం పూర్తి చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని తెలిపారు. పథకాల లబ్ధిని చేకూర్చడంలో కులం, మతం, పార్టీ, ప్రాంతం అనే విభేదాలను పక్కనపెట్టి పేదరికమే కొలమానంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యా రంగంలో పలు సంస్కరణలు తీసుకు వచ్చారని, ఇందులో భాగంగా నాడు - నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, దీనికి తోడు ఇంగ్లిష్ మాధ్యమంలో విద్యాభ్యాసం చేసే విధంగా అడుగులు వేశారని, దీని ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పోటీ ని ధైర్యం మరియు విజ్ఞానం తో ధీటుగా ఎదుర్కొనే విధంగా ఉన్నారన్నారు. విద్యతో పాటు వైద్య రంగంలో కూడా పలు సంస్కరణలు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రాష్ట్రం లోని 26 జిల్లాల్లో మెడికల్ కాలేజీ లను మంజూరు చేయడం జరిగిందని, వీటిని నాడు- నేడు ద్వారా అభివృద్ధి చేయడం జరిగిందని, అంతేకాక అవసరమైన 40 వేల మంది డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, తదితర సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 రకాల జబ్బులకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి గారు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కరోనా కాలంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతం లో నీటి సమస్య తీర్చడం కొరకు మూడు రిజర్వాయర్ ల నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.

# పెన్షన్ లాగానే... ఫ్యామిలీ డాక్టర్

ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లు ఉంటాయని, ఇందులో 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానిస్తామని చెప్పారు. వీటిలో సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు అందుతాయని వివరించారు. మండలానికి రెండు పీహెచ్‌సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారని, ఇక్కడ ఎప్పుడు ఫోన్ చేసినా డాక్టర్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ పరిధిలో నయం కాని రోగాలను వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ద్వారా ఆరోగ్యశ్రీకి రిఫర్ చేస్తారని చెప్పారు. డాక్టర్ కోసం ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. ఆస్పత్రులు, డాక్టర్ల చుట్టూ ఆరోగ్యం దెబ్బతిన్నవారు తిరగాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ప్రతి పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదనే ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం వల్ల వ్యాధులు ముదరకముందే గుర్తించవచ్చని, విలేజ్ క్లినిక్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశావర్కర్లు ఉంటారని చెప్పారు." ప్రతి 2 వేల జనాభాకు ఓ క్లినిక్ ఉంటుంది. మండలానికి రెండు పీహెచ్‌సీలు ఉంటాయి. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉంటారు. ఒకరు పీహెచ్‌సీలో ఉంటే, మరొకరు అంబులెన్స్‌లో తిరుగుతుంటారు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానిస్తాం. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయి. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు ఉంటాయి. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందిస్తాం. మందులు ఉచితంగా అందించే గొప్ప కాన్సెప్ట్ ఈ ఫ్యామిలీ డాక్టర్ "

**-సీఎం జగన్**

తోడేళ్లన్నీ ఒక్కటవుతున్నాయి - జగన్

చిలకలూరి పేట సభలో ఎప్పటిలాగే సీఎం జగన్ ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. తనను ఎదుర్కోలేక చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నారని జగన్ వాపోయారు. స్కాములు తప్ప స్కీములు తెలియవని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉండగా, దోచుకో తినుకో పంచుకో అనేది మాత్రమే తెలిసిన లంచావతారాలకు, గజ దొంగలకు, వయసు పెరిగినా బుద్ధి పెరగని క్రిమినల్ వాళ్లు అని అభివర్ణించారు. సామాజిక అన్యాయం తప్ప, న్యాయం తెలియని పరాన్నజీవులు అంటూ మాట్లాడారు. వీరంతా చంద్రబాబు, ఎల్లో మీడియా రూపంలో కనిపిస్తారని చెప్పారు. వీరికి తోడుగా దత్తపుత్రుడు కలిశాడని అన్నారు. వీళ్లందరూ మీ బిడ్డను ఎదుర్కోలేక కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. జిత్తులు, ఎత్తులు, పొత్తులు, కుయుక్తులతో వీళ్ల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం వేదికగా ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయని చెప్పారు.

# రామనామస్మరణతో మారుమోగిన "కొండగట్టు" క్షేత్రం

**బతికేపల్లి హనుమాన్ ఆలయంలో మంత్రి ఈశ్వర్ ప్రత్యేక పూజలు**

**కొచ్చేరువు హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు**

**పాదయాత్ర స్వాములకు ఆటోయూనియన్ పండ్లు, నీళ్లు పంపిణీ**









**జగిత్యాల**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులతో కిక్కిరిసిపోయింది. హనుమాన్దీక్ష తీసుకుని మండల కాలం భక్తి శ్రద్ధలతో స్వామిని కొలుస్తూ చిన్న జయంతిని పురస్కరించుకొని కొండగట్టు చేరుకొని స్వామిని దర్శించుకున్న అనంతరం మాలవిరమణ చేసుకోవడానికి పెద్ద ఎత్తున చేరుకున్న స్వాముల జై శ్రీరామ్ నామస్మరణతో కొండగట్టు క్షేత్రం మారుమోగింది. జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండే కాకుండా మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల నుండి వేలాదిమంది అంజన్న భక్తులు కాలినడకన, వాహనాల్లో ఇరుమూడితో చేరుకొని అంజన్నకు మొక్కులు చెల్లించున్నారు.గుట్టపైన భక్తులకోసం చలువ పందిల్లు వేయగా,పోలీస్ లు అవంచానియా సంఘటనలు చోటుచేసుకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద కొండగట్టులో పరిశీలించారు.పాదయాత్ర చేస్తూ కొండగట్టుకు వెళ్ళినా భక్తులకు జగిత్యాల ఆటోయూనియన్ పక్షాన చింత సుధీర్, చింత రోజా, నిహారికలు జగిత్యాల పాత బస్టాండ్లో పండ్లు, తాగు నీరు అందించగా కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,పట్టణ పోలీసులు కార్యక్రమంలో పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి కొచ్చేరువు ఆంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు గోత్రా నామాధులతో అర్చనలు చేసి ఆశీర్వధించి సన్మానించారు. మంత్రి వెంట జెడ్పిటిసి రాజేందర్ రావు,సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణు తదితరులున్నారు.బతికేపల్లి, మోతే, రాయికల్, తదితర హనుమాన్ ఆలయాల్లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి కర్నాకర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు జీవన్ రెడ్డి పేరిట నాయకుల పేరిట అర్చన చేశారు.జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.వారి వెంట నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, తాండ్ర సురేందర్, గజ్జెల స్వామి, రాములు గౌడ్, జగన్మోహన్ రెడ్డి, మల్లేశం, తదితరులు ఉన్నారు.జగిత్యాల జిల్లాలోని వివిధ ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో గురువారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని పూజలు చేశారు.

# మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**తిరుపతి**





రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే మహోన్నత లక్ష్యంతో, పేదవారికి కూడా ఆధునిక వైద్యం ఉచితంగా అందించాలని ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గత అక్టోబర్ 21 న గౌ.ముఖ్యమంత్రిచే ప్రారంభించబడి ప్రయోగాత్మకంగా అమలు చేయబడుతున్న వైద్య సేవలు ప్రజల ముంగిటకు మన రాష్ట్ర ప్రభుత్వం 104 వాహనాల ద్వారా అందిస్తున్నదని నేడు ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే మహోన్నత కార్యక్రమాన్ని గౌ. ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం, లింగం గుంట్ల గ్రామం నుండి పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు అయ్యేలా లాంఛనంగా ప్రారంభించగా తిరుపతి జిల్లాలో పుత్తూరు మండలం తడుకు గ్రామం నుండి గౌ. ఉప ముఖ్యమంత్రి మరియు ఇంఛార్జి మంత్రి కే నారాయణ స్వామి గారు జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి తో కలిసి ప్రారంభించి జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ డాక్టర్, నర్సులు అంటే వారు దేవుళ్ళు, దేవతలతో సమానమని అన్నారు. విద్యా, వైద్యం అభివృద్ధి చేస్తే విద్య ద్వారా మెరుగైన జీవితం ఉంటుందని నమ్మిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. కులాన్ని మతాన్ని చూడకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ముఖ్యమంత్రి భారత దేశంలోనే అత్యంత ప్రాధాన్యత వినూత్నమైన వైద్య విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. సుమారు 30 లక్షల ఇళ్లు పేదలకు ఇచ్చి, నవరత్నాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కుటుంబంలో పిల్లలు తల్లి తండ్రులను నిర్లక్ష్యం చేసి చూసుకోలేకున్నా, వారికి కన్న కొడుకులా, అవ్వా తాతలకు మనవడిగా పింఛను అందిస్తున్నారని తెలిపారు. కార్వేటి నగరంలోని కాశీ వీధిలో 75 సం. అయినా గ్రామ కంఠం అని పట్టాలు ఇవ్వలేదని, సెల్వి అనే గ్రామస్థురాలు మాట్లాడుతూ అమ్మఒడి, ఆసరా తదితర ప్రభుత్వ పథకాలు అందుతున్నా కూడా ఇంటి పట్టా అందిందని ఇల్లు అందలేదని వివిధ రాజకీయ కారణాలతో మాట్లాడడం జరిగిందనీ, ఇలా ఇతర రాజకీయ పార్టీలు ప్రజలను పక్క దోవ పట్టిస్తూ కావాలని ప్రభుత్వాన్ని అపనిందల పాలు చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ఎన్నో వేల కోట్లు ఖర్చు చేసి ప్రజల సంక్షేమం, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టితో అమలు చేస్తోందని, ప్రతి పేద వాడి పిల్లలు

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ఎటూ తేల్చుకోలేకపోతున్న పవన్

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన , బీజేపీ మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం. కానీ కలిసి పని చేయడం లేదు. మీరు కలసి రావడం లేదంటే మీరు కలసి రావడం లేదని రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉపఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉపఎన్నికల్లోనూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామన కానీ పవన్ కల్యాణ్ అంగీకరించలేదని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి చెబుతున్నారు. అయితే రాష్ట్ర బీజేపీ నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని.. అసలు వారిని తాను పట్టించుకోవడంలేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ.. హోంమంత్రి అమిత్ షా కానీ అపాయింట్‌మెంట్ ఇవవలేదు. దీంతో బీజేపీ అధ్యక్షుడు నడ్డా, ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధరన్‌తో చర్చలు జరిపి వచ్చేశారు. బీజేపీ అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్ కల్యాణ్ చాలా సార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్ కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బీజేపీ తరపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోదీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోదీని కలిశారు పవన్ కల్యాణ్. అదే చివరి సారి. తర్వాత ఎన్నికల ప్రచారంలో.. ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్ ను కలిశారు కానీ.. ఢిల్లీకి



వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉపఎన్నికల్లో బీజేపీనే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్ షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కు నిరాశే ఎదురయింది. జాతీయ నేతలు రాష్ట్ర స్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్ కల్యాణ్ ఈ విషయంలో చొరవచూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. తిరుపతి ఉపఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బీజేపీతో పొత్తు వల్ల నష్టపోయామని కొంత మంది జనసేన నేతలు మీడియా ఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్‌కు నివేదికలు వెళ్లడంతో... పవన్ విషయంలో ప్రయారిటీ తగ్గించుకున్నట్లుగా చెబుతున్నారు.పవన్ కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు. మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే. తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు. కానీ అపాయింట్ మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు. ఢిల్లీకి వెళ్తే బీజేపీలో టాప్ టు ఇద్దరూ అపాయింట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో.. రాష్ట్ర బీజేపీ నేతల్ని తక్కువ చేసి.. తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. పవన్ కల్యాణ్ , నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో ఏపీ బీజేపీ సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది. పవన్ కంటే ముందే వారితో జేపీ నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు. తర్వాత పవన్ తో నడ్డా భేటీ అయ్యారు. ఈ రెండు సమావేశాల తర్వాత ఏపీ బీజేపీ నేతలకు ఓ క్లారిటీ వచ్చింది. అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా... తాము ఎవరినో ఓడించడానికి.. లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు.ఎలా చూసినా పవన్ కల్యాణ్ విషయంలో బీజేపీ హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు. అయితే పవన్ మాత్రం ఎటూ తేల్చుకోలేక స్పష్టంగా ఓ దారిని ఎంచుకోలేకపోతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఒక్కటైన కమ్యూనిస్టులు...

**హైదరాబాద్ :**

సీపీఐ, సీపీఎం మధ్య అవగాహన కుదిరిందా? భవిష్యత్‌లో ఆ రెండు పార్టీలు కలసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నాయా? రెండు ఎర్రజెండాలు కలిసి తెలంగాణలో గులాబీ జెండాకు జై కొడుతున్నాయా? కాషాయానికి వ్యతిరేకంగానే కామ్రెడ్లు ఈ నిర్ణయం తీసుకున్నారా? బీఆర్ఎస్‌తో పొత్తు, సీట్ల ఒడంబడికలే కీలకంగా మారనున్నాయా? ఏప్రిల్ 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండులో జరిగే సీపీఐ, సీపీఎం సంయుక్త బహిరంగ సభ ఎలాంటి సందేశం ఇవ్వబోతోంది?తెలంగాణలో ఆ రెండు ఎర్రజెండాలు భుజంభుజం కలిపాయి! సిద్ధాంతాలు రాద్ధాంతాలు పక్కన పెట్టి, వామపక్షాల ఐక్యత అనే పాత నినాదానికి బూజు దులిపారు. ఒక అవగాహనతో కలిసి పనిచేయాని సీపీఎం, సీపీఐ నిర్ణయిం చుకున్నాయి! బీజేపీకి వ్యతిరేకంగా తీసుకున్న ఈ నిర్ణయంలో గులాబీ జెండాకు ఇద్దరు కామ్రెడ్లు జై కొట్టారు. అ క్రమంలోనే మును గోడులో బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చింది సీపీఎం. అధికార ఃఖీూతో పొత్తు, సీట్ల పంం కాలే ఈ నిర్ణయంలో కీలకంగా మారబో తున్నాయి! ఏప్రిల్ 9న ఎగ్జిబిషన్ గ్రౌండులో జరగబోయే వామపక్షాల సంయుక్త బహిరంగసభ కేడర్‌కు ఒక సందేశం ఇవ్వబో తోంది! ఈ మేరకు ఇరు పార్టీలు జాయింట్ ప్రెస్ మీట్ పెట్టాయి.తెలంగాణలో బీజేపీకి స్థానం లేదన్నారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. బీజేపీ దుస్సాహసానికి పాల్పడుతోందని విమర్శిం చారు. మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే దేశం విచ్ఛిన మవు తుందన్నారు. తెలంగాణో బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. అధికారపార్టీతో పొత్తు విషయంలో సీట్ల అంశమూ కీలకమే అన్నారాయన. రాహుల్ గాంధీపై అనర్హతవేటు పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందన్నారు. సీబీఐని బాగా పొగిడిన మోదీ ..గతంలో ఇదే సీబీఐని కాంగ్రెస్ జేబు సంస్థ అని విమర్శించింది మర్చిపోయారని తమ్మినేని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పోరాడుదామని షర్మి తనతో మాట్లాడారనీ.. కానీ బీజేపీ వైఫల్యాల గురించి షర్మిల మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. ఎప్రిల్ 9న ఎగ్జిబిషన్ గ్రౌండులో సీపీఐ, సీపీఎంల సంయుక్త బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభకు రెండు పార్టీల జాతీయ నేతలు, రాష్ట్రస్థాయి, జిల్లా, మండల స్థాయి నేతలు హాజరవుతారని తమ్మినేని వెల్లడించారు.బీజేపీ తన ఎదుగుదల కోసం సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు. రాహుల్ గాంధీ ఎంపీ అనర్హత అంశం చర్చకు రాకుండా ప్రధాని తనస్థాయి మరిచి బీసీలను విమర్శిస్తున్నారని అన్నారు. మోదీ తన ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ప్రధాని చదువు గురించి అడిగితే రూ. 25 వేల జరిమానా విధించడం ఏంటని అన్నారు. మోదీలను ప్రశ్నిస్తే అనర్హత వేటు, రెండేళ్ళ జైలు శిక్ష విధిస్తుంటే దేశం ఎటుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్కిస్ బానో కేసులో దోషులకు బీజేపీ నేతలు సాదర స్వాగతం పలికారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నేతల పై వేధింపులు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. మోదీది ఫాసిస్టు పరిపాలన అన్నారాయన. మోదీ విధానాలే ప్రతిపక్షాలను ఒక్కటి చేస్తున్నాయని కూనంనేని పేర్కొన్నారు.

# ఇక అనంతపురం... రత్నాల పురం

## రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో వైభవం

**అనంతపురం:**

ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన, విలువైన ఖనిజ సంపదను శాస్త్రవేత్తలు గుర్తించారు. హైదరాబాద్‌లోని నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్.. అనంతపురం జిల్లాలో నిర్వహించిన పరిశోధనల్లో ఎంతో విలువైన 15 విశిష్ట ఖనిజాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. తాజాగా గుర్తించిన ఖనిజ లవణాలు ప్రజలు రోజువారీ అవసరాలైన సెల్‌ఫోన్‌ల నుంచి టీవీల వరకు అనేక వస్తువులలో ఉపయోగిస్తారని నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా కార్లు, ఆటోమొబైల్ పరిశ్రమల్లోనూ వీటిని వినియోగిస్తారని తెలిపారు.అనంతపురం జిల్లాలో అనేక ప్రాంతాల్లో సైనైటిస్ వంటి సాంప్రదాయేతర శిలలపై నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధనలు నిర్వహించిన క్రమంలో 15 అరుదైన, విశిష్టమైన ఖనిజ లవణాలను గుర్తించింది. శాస్త్రవేత్తలు పరిశోధిస్తున్న సమయంలో లాంథనైట్ సిరీస్‌లోని పలు మూలకాలు, ఖనిజ లవణాలు వెలుగులోకి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యంగా శాస్త్రవేత్తలు గుర్తించిన వాటిలో సెరియేట్, థోరైట్, అల్లనైట్, టాంటలైట్, కొలంబైట్, అపటైట్, మోనజైట్, పైరోక్లోర్ యూక్జెనైట్, ఫ్లోరైట్, జిర్కోన్ వంటి ఖనిజ లవణాలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు అక్కడ రేడియో యాక్టివ్ మూలకాలు కూడా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.అనంతపురం జిల్లాలో 15 రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ కి చెందిన భారీ నిక్షేపాలను కనుగొన్న శాస్త్రవేత్తలు ఇవి అనేక రంగాలలో అద్భుతమైన ప్రయోజనాలను చేకూరుస్తాయన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, క్లీన్ ఎనర్జీ ,శాశ్వత అయస్కాంతాల తయారీతోపాటు, ఆధునిక ఎలక్ట్రానిక్స్‌లో కీలక భాగమైన విండ్ టర్బైన్లు, జెట్ ఎయిర్ క్రాఫ్ట్ సహా అనేక ఇతర రంగాలలో వీటిని వాడతారని చెబుతున్నారు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని దంచర్ల, పెద్దవడుగూరు, దండువారిపల్లి, రెడ్డిపల్లి చింతల్ చెరువు, పులికొండ కాంప్లెక్స్ ఈ ఖనిజాలకు కేంద్రాలుగా ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మరింత లోతుగా ఇక్కడ ఉన్న ఖనిజ నిక్షేపాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన ఎన్జీఆర్ఏ శాస్త్రవేత్త పీవీ సుందర్ రాజు.. రెడ్డి పల్లె, పెద్దవడుగూరు ప్రాంతాలలో తవ్వకాలు చేపట్టామని, అక్కడే జిర్కోన్ పలు రూపాలలో లభ్యమైందని తెలిపారు. మోనజైట్ గింజల రూపంలో, పలు రంగులలో కనిపించిందని వెల్లడించారు. ఇది రేడియోధార్మిక మూలకాల ఉనికిని సూచిస్తోందని ఆయన తెలిపారు. ఇక్కడ ఉన్న సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, 300 నమూనాలను సేకరించామని, మరింత జియో కెమికల్ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గురించి మరింత తెలుసుకోవడానికి డీప్ డ్రిల్లింగ్ ద్వారా మరిన్ని లోతుగా అధ్యయనాలు నిర్వహించడానికి సైంటిస్టుల బృందం సిద్ధమవుతోంది. ఈ మూలకాలు క్లీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్, శాశ్వత అయస్కాంతాల తయారీలో కూడా ఉపయోగించబడతాయి. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వాటి ప్రకాశించే, ఉత్ప్రేరక లక్షణాల కారణంగా అధిక సాంకేతికతలో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. ఆల్కలీన్ సైనైట్‌లో మెటలోజెని కోసం చిక్కులతో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మెటలోజెని అనేది ఒక ప్రాంతం భౌగోళిక చరిత్ర. దాని ఖనిజ నిక్షేపాల మధ్య జన్యు సంబంధాన్ని వివరించే భూగర్భ శాస్త్రంలోని శాఖ. ఆల్కలీన్ కాంప్లెక్స్‌లు అనంతపురం జిల్లాలోని పాలియోప్రొటెరోజోయిక్ కడప బేసిన్‌కు పశ్చిమ, నైరుతి దిశలో ఉన్నట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు

# మూడు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు

**హైదరాబాద్ :**

తెలంగాణకు మరో మూడు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి. ఈ మేరకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) అనుమతి మంజూరు చేసింది. జనగామ, కామారెడ్డి, వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరం నుంచి తరగతుల ప్రారంభానికి అనుమతి ఇచ్చింది. ఒక్కో కళాశాలలో వంద చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ఈ ఏడాది కొత్తగా నిర్మల్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, సిరిసిల్ల, వికారాబాద్‌లలో మొత్తం తొమ్మిది ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనుంది. వీటిలో మూడు కాలేజీల ప్రారంభానికి అనుమతి ఇస్తూ ఎన్ఎంసీ మెడికల్ అసెస్‌మెంట్ రేటింగ్ బోర్డు(ఎంఏఆర్‌బీ) ఉత్తర్వులు జారీ చేసింది. మిగిలిన వాటి అనుమతి ప్రక్రియ వివిధ దశల్లో ఉందని.. వాటికి కూడా అనుమతి వస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. అనుమతి వచ్చిన మూడు వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ నిబంధనల మేరకు బోధన సిబ్బందిని నియమించడంతో పాటు మౌలిక వసతులను కల్పించాలని స్పష్టం చేశాయి.ఇటీవల సీఎం కేసీఆర్ ఎనిమిది కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తర్వాతి దశలో రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, జనగామ, నిర్మల్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పరిపాలన అనుమతులు మంజూరు చేసి, బడ్జెట్‌లో నిధులనూ కేటాయించింది. తాజాగా ఆయా కాలేజీలకు మరో 313 పోస్టులను మంజూరు చేసింది. ఇక కొత్తగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 100 చొప్పున మొత్తం 300 సీట్లు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించనున్న 9 మెడికల్ కాలేజీలను జూలై నాటికి సిద్ధం చేయాలని ఇటీవల మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్ జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరంలోనే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. కొత్త కాలేజీల పనుల పురోగతిపై ఆయా జిల్లాల మంత్రులు సత్యవతిరాథోడ్, పువ్వాడ అజయ్‌కుమార్, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి సమీక్షించారు. జూలై నాటికి తరగతులు ప్రారంభించేందుకు అన్ని వసతులు కల్పించాలని, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల భర్తీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులు తరుచూ సమీక్షలు నిర్వహించి ఫర్నిచర్, ఇతర పరికరాల సరఫరా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# నా రాజకీయ భవిష్యత్ జగన్ పెట్టిన భిక్షే

**40 ఇయర్స్ చంద్రబాబు ప్రజారోగ్యం కోసం ఏం చేశారు?**

**ఫ్యామిలీ డాక్టర్ పథకం వినూత్నం. ..విలక్షణం**

**...ఇది జగన్ మానసపుత్రిక**

**బహిరంగ సభలో విడదల రజని**

**పల్నాడు**

చిలుకలూరిపేటలో అంతా జగనన్న అని పిలిస్తే ఎక్కడో ఉన్న చంద్రబాబు ఉలిక్కి పడాలని కార్యక్రమానికి హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పూర్తిస్థాయి ప్రారంభం కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా చిలుకలూరిపేట లింగంగుంట్ల వద్ద జరిగిన బహిరంగ సభలో విడదల రజని ప్రసంగించారు. సాధారణ బీసీ మహిళ అయిన తనకి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇవ్వడంతో పాటు మంత్రిని చేశారంటూ సీఎం జగన్కు విడదల రజిని కృతజ్ఞతలు తెలియజేశారామె. తన రాజకీయ జీవితం, తన పదవులు, రాజకీయ భవిష్యత్తు మీరు పెట్టిన భిక్షేనంటూ సీఎం జగన్ను ఉద్దేశిస్తూ భావోద్వేగంతో రజిని కంటతడి పెట్టారు. సీఎం జగన్ ఆశయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారామె. భారత దేశ ఆత్మ గ్రామ సీమల్లోనే ఉందని గాంధీజీ ఏనాడో చెప్పారు. పల్లె సీమలే దేశానికి పట్టుకోమలని మన సీఎం జగన్ బలంగా నమ్మారు. అందుకే



వలంటీర్ వ్యవస్థ తెచ్చారని, ఆ వ్యవస్థ ఆత్మబంధువుల్లాగా పని చేస్తోంది. మహానగరాల్లో ధనవంతులు వినే ఫ్యామిలీ డాక్టర్ అనే మాటను గ్రామాల్లో ఉండే పేదల కోసం ఇక నుంచి ఫ్యామిలీ డాక్టర్ ఉండబోతున్నాడని ఆమె పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం వినూత్నం, విలక్షణం. ఇది జగన్ మానసపుత్రిక అని మంత్రి రజిని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్లో వైద్య సేవలు ఉచితమని, గ్రామాల్లో పేదల ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, అలాగే గ్రామాల్లో కూడా వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ సేవలు కొనసాగనున్నాయని ఆమె తెలిపారు. నాలుగేళ్లలో ఒక ముఖ్యమంత్రి ఎంత చేయొచ్చో సీఎం జగన్ ఆరోగ్య రంగంలో చేసి చూపించారని మంత్రి రజిని పేర్కొన్నారు. అయితే.. 40 ఇయర్స్ అని చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఏనాడూ ప్రజారోగ్యం గురించి ఆలోచించలేదని, పైగా ఆరోగ్య రంగాన్ని అమ్మకానికి పెట్టారని మంత్రి రజిని మండిపడ్డారు. పైగా దోమలపై దండయాత్ర, ఈగలపై కత్తి యుద్ధమంటూ కాలక్షేపం చేశారో రాష్ట్ర ప్రజలు చూశారని ఆమె గుర్తు చేశారు. పేదవాడి ఆరోగ్యం కోసం ఏనాడూ మంచి ఆలోచించలేదని, కేవలం మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని చంద్రబాబుపై ఆమె మండిపడ్డారు.

నలుగురు ఎమ్మెల్యేలను కొనొచ్చేమో, నాలుగు టీవీలు.. పత్రికలు ఉండొచ్చేమో, నాలుగు పార్టీలతో పొత్తు ఉండొచ్చేమో. కానీ, గుర్తు పెట్టుకోండి చంద్రబాబుగారు నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో మీరు ఎప్పటికీ ఉండరు. ఆ స్థానం జగనన్నదని మంత్రి రజిని ఉద్ఘాటించారు. చంద్రబాబు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయొచ్చేమోగానీ, జగన్ కోసం ప్రాణమిచ్చే ప్రజాభిమానం కొనసాగించలేరని పేర్కొన్నారామె. దుష్టచతుష్టయం ఎన్ని పన్నాగాలు పన్నినా.. భూమి చీలినా.. నింగి కుంగినా.. అన్యాయానికి ఓటమి తప్పదని, చంద్రబాబు టీడీపీ ఓటమి తప్పదని, జగనన్న గెలుపు తథ్యమని మంత్రి రజిని పేర్కొన్నారు. వెలుగు కావాలంటే సూర్యుడు కావాలి.. ఊపిరి కావాలంటే వాయుదేవుడు కావాలి.. పంట పండాలంటే వరుణ దేవుడు కావాలి.. అలాగే ఆంధ్రప్రదేశ్ ఆనందంగా ఉండాలంటే జగనన్నే కావాలి.. మళ్లీ మళ్లీ జగనన్నే రావాలి అని పేర్కొన్నారు. ఏపీ ప్రస్తుతం మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు అంటోందని.. జై జగన్ నినాదాల నడుమ ప్రసంగం ముగించారామె.

# స్పా ముసుగులో వ్యభిచారం

**హైదరాబాద్:**

మన దేశంలో వ్యభిచారం చట్టరీత్యా నేరం. అయినా సరే.. కొందరు దుండగులు ఈ వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తున్నారు. యువతుల్ని బలవంతంగా ఈ రొంపిలోకి దింపి.. క్యాష్ చేసుకుంటున్నారు. స్పా మాటున వ్యభిచార గృహాలను నడుపుతున్నారు. పైన పటారం లోన లొటారం అన్నట్టు.. బయట స్పా బోర్డులు పెట్టి, లోపల మాత్రం ఈ పాడుపని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ఎన్నో వ్యభిచార గృహాలపై ఉక్కుపాదం మోపినా.. కొందరు ఇంకా ఈ దందాని నడిపిస్తూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా పంజాగుట్టలోనూ ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేసి.. ఏకంగా 20 మంది యువతుల్ని కాపాడారు. ఆ వివరాల్లోకి వెళ్తే.పంజాగుట్టలో ఒక స్పా ఉంది. అయితే.. అది పేరుకి మాత్రమే స్పా, లోపల మాత్రం వ్యభిచార వ్యాపారం సాగుతోంది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అక్షయ్ అలియాస్ వినయ్, ఆర్. శృతి ఈ వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కొంతకాలం నుంచి ఎవ్వరికీ అనుమానం రాకుండా వీరు ఈ పాడుపనిని కొనసాగిస్తున్నారు. అయితే.. ఈ విషయం గురించి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలిసింది. దీంతో.. సోమవారం రాత్రి పంజాగుట్ట పోలీసుల సహకారంతో ఆ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిజంగానే ప్రాస్టిట్యూషన్ దందా నడుస్తుండటం చూసి.. ఒక్కసారిగా ఖంగుతిన్నారు. దీంతో.. వినయ్, శృతితో పాటు అందులో ఉద్యోగం చేసే మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన 20 మంది యువతుల్ని కాపాడిన పోలీసులు.. విటుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## టెంపో బోల్తా-ప్రయాణికులకు గాయాలు

**నంద్యాల**




నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం సమీపంలో కర్ణాటక నుండి అహోబిలం నరసింహస్వామి దర్శన నిమిత్తం 12 మంది యాత్రికులతో ప్రయాణిస్తున్న టెంపో వెహికల్ అహోబిలం సమీపంలో దుర్గమ్మ గుడి దగ్గర అదుపుతప్పి బోల్తా పడింది. ఇద్దరికీ యాత్రికులకు స్వల్ప గాయాలయ్యాయి. అహోబిలం వీఆర్వో పరమేశ్వర్ రెడ్డి స్పందించి వెంటనే 108 సమాచారం అందించడము స్వల్పంగా గాయాలైన వారిని చికిత్స అందజేశారు

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హౌస్ అరెస్టు

**నెల్లూరు**

నెల్లూరు రూరల్ పరిధిలో పొట్టేపాల్లెం కలుజు వద్ద బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదన ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ కలుజు వద్ద ఈ రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జలదీక్ష చేపడతానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రకటించడం తో జలదీక్ష కు అనుమతి లేదంటూ ఈ రోజు తెల్లవారు జామున ఎమ్మెల్యేను పోలీసులు హౌజ్ అరెస్ట్ జేశారు. సమాచారం అందుకున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చారు, దీంతో కోటం రెడ్డి ఇంటి వద్ద భారీగా పోలీసులును మోహరించారు.

## కాలువలోకి అంబులెన్స్ బోల్తా

**ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం తర్నం వద్ద తాత్కాలిక వంతెన పై నుంచి కాలువలోకి అంబులెన్స్ బొల్తా పడింది. మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి నాందేడ్ కు డెడ్ బాడీతో వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. డెడ్ బాడీ తో పాటు అందులో ప్రయాణిస్తున్న వారిని స్థానికులు సురక్షితంగా బయటకు తీసారు.

## శభాష్ కల్పన

**రంగారెడ్డి**

ఎల్బీనగర్ లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఏసీపీ శ్రీధర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఎంతటి అధికారి కూడా మొబైల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలలోకి అనుమతి లేదు. సీపీ లోపలికి వెళ్ళేటప్పుడు తనిఖీలలో భాగంగా ఉమెన్ కానిస్టేబుల్ కల్పన సార్ మొబైల్ ఫోన్ అని అడిగి మొబైల్ తీసుకుంది. డ్యూటీ సక్రమంగా చేసినందుకు సీపీ ఆమె 500 రూపాయలు రివార్డు ఇచ్చారు. ఉమెన్స్ కానిస్టేబుల్ డ్యూటీ విషయంలో నిక్కచ్చిగా డ్యూటీ చేస్తున్న కల్పనను ప్రశంసించారు.
సీపీ మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున నుండి నియమ నిబంధనలు ఉన్నాయి. పరీక్ష కేంద్రాల లోపలికి వెళ్ళేటప్పుడు గెట్ వద్ద డ్యూటీ చేస్తున్న అధికారులు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఎస్ఎస్సి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్ కోసము, పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఎలాంటి లోపాలు, గొడవలు జరగకుండా పోలీస్ డిపార్ట్మెంట్ నుండి గట్టి బందోబస్తు చేస్తున్న మని తెలిపారు.

## గుణదల ట్రాక్ పై తప్పిన పెను ప్రమాదం

**విజయవాడ**

గుణదల రైల్వే ట్రాక్ పై పెను ప్రమాదం తప్పింది. గుణదల ట్రాక్ లెవెల్ క్రాసింగ్ లో కార్లు ట్రాక్టర్ల వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. వాహనాలు నిలిచిపోయాయి. ఆదే సమయానికి ట్రైన్ రావడంతో స్థానిక ప్రజలు, వాహన చోదకులు భయాందోళనకు గురయ్యాయి. స్టేషన్ మాస్టర్ చొరవతో స్థానికులు గొలుసులతో ట్రాఫిక్ ను నియంత్రించారు. ఘటన తరువాత గుణదల ట్రాక్ పై ఫోర్ వీలర్స్ ఆపాలంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. ప్రతిరోజు ఇదే ఇదే తంతు అని ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపించారు. తక్షణమే గుణదల ట్రాక్ పై ట్రాఫిక్ ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని వారు అంటున్నారు.

## ఏప్రిల్ 7న డయల్ యువర్ ఈవో

**తిరుమల**

డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఏప్రిల్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

## చేగొండి జన్మదిన వేడుకలు

**పాలకొల్లు**

మాజీ ఎంపీ చేగొండి వెంకట హరి రామ జోగయ్య 87వ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు దం పేటలో పేదలకు ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మళ్లీనీడి బాబి చేగిండి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం

**విజయవాడ :**

2024 ఎన్నికల మెగా బ్యాటిల్‌కు ప్రజల మద్దతును పొందేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 'మాస్ ఇంటరాక్షన్ స్ట్రాటజీ'ని రచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఒక్కరికీ ఉమ్మడి సందేశాన్ని చేరవేసేందుకు 'జగనన్నే మా భవిష్యత్తు' పేరుతో పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించబోతున్నారు. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఎన్నికల ప్రచారానికి వైఎస్ఆర్సీపీ సమరశంఖం పూరించబోతోంది. 'జగనన్నే మా భవిష్యత్తు' పేరుతో ఇప్పటివరకు కనీవినీ ఎరగని రీతిలో సరికొత్త ఎన్నికల ప్రచారం ప్రారంభించబోతోంది. మొదటి దశ ఏప్రిల్ 7 నుంచి 20వరకు అంటే రెండు వారాల పాటు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని ఇంటింటికి ఈ ప్రచారాన్ని తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించినట్టు తెలుస్తోంది. వైఎస్ఆర్సీపీ వర్గాలు అందిస్తున్న సమాచారం ప్రకారం రెండువారాల పాటు అంటే ఏప్రిల్ 7-14వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' క్యాంపెయిన్ స్టార్ట్ అవుతుంది. కొత్తగా నియమితులైన జగనన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారథిలు ఇందులో ప్రధానంగా పాల్గొంటారు. దాదాపు 7లక్షల మంది జగనన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఆంధ్రప్రదేశ్ లోని 1.65 కోట్ల ఇళ్లకు వెళ్లి ఈ ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు. రాజకీయ వర్గాల్లో ప్రతిధ్వనించేలా వైఎస్ఆర్‌సీపీ క్యాడర్ ఏకగ్రీవంగా సందేశాన్ని ప్రసారం చేస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ అట్టడుగు వర్గాలకు రెండు కీలక సందేశాలను పంచుతుందని నాయకులు వివరించారు. ఇంటింటికీ ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్సీపీ బృందాలు కరపత్రాలు, పుస్తకాలు, స్టిక్కర్లు పంపిణీ చేస్తారు. "గతంలో ఏం చేశారు ఇప్పుడేం చేస్తున్నారని కరపత్రంలో ముద్రించి అందిస్తారు. 2019లో జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన తరువాత చేసిన అభివృద్ధి-సంక్షేమ పనులు, చంద్రబాబునాయుడు హయాంలో చేసిన పనులను పోలుస్తూ తయారు చేసిన పాంప్లెట్లను ఇంటింటికి పంచుతారు. 'ప్రజా మద్దతు పుస్తకం' కింద ప్రశ్నాపత్రాన్ని పూరించి, నివాసితులకు రసీదు ఇస్తారు. 'డోర్, మొబైల్ స్టిక్కర్లను అందిస్తారు. కుటుంబ యజమాని అనుమతితో ఫోన్, డోర్‌పై అతికిస్తారు. 'మిస్డ్ కాల్' కార్యక్రమం కింద, జగనన్న పాలనకు తమ మద్దతును తెలియజేయడానికి 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని వారు ఇంటింటా అభ్యర్థిస్తారు. ఈ వినూత్న ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నేరుగా ప్రజలతో మమేకం కావడానికి సహాయపడుతుందని వైఎస్ఆర్సీపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ ఆర్మూరు నుంచి కవిత

**నిజామాబాద్ :**

బీఆర్ఎస్ ముఖ్య నేతల్లో ఒకరైన కల్వకుంట్ల కవిత మళ్ళీ లోక్‌సభకు పోటీ చేస్తారనే ప్రచారం జోరందుకుంది. ఆ ప్రచారానికి బలం చేకూర్చేలా.. నిజామాబాద్ లోక్‌సభ సీటు మీద ఫోకస్‌పెట్టి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారట ఆమె. జగిత్యాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని క్యాడర్‌కు నేనున్నానే భరోసా ఇచ్చారట. ఇటు నిజామాబాద్ సిట్టింగ్‌ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు ఏర్పాటు పై మాట తప్పారంటూ?. పసుపు రంగు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం? యుద్ధానికి సిద్ధమన్న సంకేతాలు పంపడమేనంటున్నారు. ఎంపీ అర్వింద్ ను వెంటాడి, వేటాడి ఓడిస్తానంటూ గతంలో ఛాలెంజ్ చేసిన కవిత.. అందులో భాగంగానే నిజామాబాద్ లోక్‌సభ బరిలో దిగేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారట. ఈడీ కేసుల విచారణ తర్వాత తొలిసారిగా పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఉన్న జగిత్యాలలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు కవిత. అలాగే ఈ నియోజకవర్గం పరిధిలో ఉన్న మరో రెండు మూడు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో జరిగే సమావేశాల్లో కూడా పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారట. బీజేపీ దూకుడుకు చెక్ పెట్టి.. జిల్లాలో మరింత యాక్టివ్ రోల్ పోషించాలని డిసైడ్ అయ్యారట ఎమ్మెల్సీ. ఇటు టీఆర్ఎస్, బీఆర్ఎస్ గా మారడంతో.. జాతీయ రాజకీయాల్లో కవితకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు కేసీఆర్ సైతం సుముఖంగా ఉన్నారట. ఆ క్రమంలోనే ఆమెను నిజామాబాద్ లోక్‌సభ బరిలో దింపాలని యోచిస్తున్నారట కేసీఆర్.నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత.. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచే ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో రెండో సారి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత పొలిటికల్‌గా కొంచెం సైలెంట్ గా ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి శాసన మండలిలో అడుగు పెట్టారామె. ఇక పోగొట్టుకున్న చోటే.. వెదుక్కోవాలన్న పట్టుదలతో నిజామాబాద్ ఎంపీ సీటు మీద ఫోకస్ చేస్తున్నారట. లోక్ సభ ఎన్నికల కంటే ముందే అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నా.. కవిత మాత్రం ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారట. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచేలా ప్లాన్ చేసి.. ఆ బాధ్యతను తానే తీసుకోవాలనుకుంటున్నారట కవిత. ఎంపీ అర్వింద్ ను ఓడిస్తానని ప్రకటించిన ఎమ్మెల్సీ? అందుకు అనుగుణంగా ఆయన ఎక్కడి నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తే అక్కడ బలమైన అభ్యర్థిని పెట్టి .. ఓడించాలని ప్లాన్ చేస్తున్నారట. ఒకవేళ ఎంపీగా పోటీ చేస్తే తానే నేరుగా?రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనే యోచనలో ఉన్నారట.ఇదంతా ఒక ఎత్తయితే?కవిత అసెంబ్లీకి పోటీ చేస్తారన్న మరో వార్త ప్రచారంలో ఉంది. నిజామాబాద్ అర్బన్, బోధన్, జగిత్యాలలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి బరిలో దిగే ఛాన్స్ ఉందన్న మాటలు వినిపిస్తున్నాయి. కానీ?.వాటిని పెద్దగా ఎవరూ విశ్వసించడం లేదు. ఆమె గురి మొత్తం లోక్‌సభ సీటు మీదే ఉందన్నది లోకల్ టాక్. స్థానికంగా ఉండే ఎమ్మెల్సీ సన్నిహితులు కూడా..ఇదే విషయం చెబుతున్నారట. మొత్తంగా చూస్తే? కవిత ఈసారి ఎంపీగా గెలిచి బీఆర్ఎస్ తరపున జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని చూస్తున్నారట.

# వయస్సు పెరిగింది...కానీ బుద్ధి రాలేదు

**గుంటూరు:**

చిలకలూరి పేట సభలో ఎప్పటిలాగే సీఎం జగన్ ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. తనను ఎదుర్కోలేక చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నారని జగన్ వాపోయారు. స్కాములు తప్ప స్కీములు తెలియవని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉండగా, దోచుకో తినుకో పంచుకో అనేది మాత్రమే తెలిసిన లంచావతారాలకు, గజ దొంగలకు, వయసు పెరిగినా బుద్ధి పెరగని క్రిమినల్ వాళ్లు అని అభివర్ణించారు. సామాజిక అన్యాయం తప్ప, న్యాయం తెలియని పరాన్నజీవులు అంటూ మాట్లాడారు. వీరంతా చంద్రబాబు, ఎల్లో మీడియా రూపంలో కనిపిస్తారని చెప్పారు. వీరికి తోడుగా దత్తపుత్రుడు కలిశాడని అన్నారు. వీళ్లందరూ మీ బిడ్డను ఎదుర్కోలేక కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. జిత్తులు, ఎత్తులు, పొత్తులు, కుయుక్తులతో వీళ్లు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం వేదికగా ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయని చెప్పారు." రాష్ట్రంలో మీ బిడ్డ ఒక్కడు ఒకవైపున ఉంటే.. ఒక మంచి కాదు.. రెండు మంచిలు కాదు.. ఏకంగా నవరత్నాలతో మీ బిడ్డ ఎదురయ్యాడని చెప్పారు. నవరత్నాలతో మీ బిడ్డ వస్తుంటే.. తోడేళ్లంతా ఒక్కటవుతున్నారు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండండి. మీ బిడ్డకు మీరే సైనికులు. నేను ఏదైతే చెప్తానో అదే చేస్తాలంచాలు, వివక్ష లేకుండా పాలన చేస్తున్నాం "
-సీఎం జగన్"ఏపీలో 100 శాతం ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టులు భర్తీ చేశాం. రాష్ట్రంలో స్టాఫ్ నర్సుల పోస్టులు వంద శాతం భర్తీ చేశాం. చంద్రబాబు పాలనలో వైద్య ఆరోగ్య రంగంపై రూ.8 వేల కోట్లు ఖర్చు చేస్తే.. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యంపై రూ.18 వేల కోట్లు ఖర్చు పెట్టాం. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు కడుతున్నాం. శిథిలావస్థకు చేరిన మరో 11 మెడికల్ కాలేజీల రూపు రేఖలు మారుస్తున్నాం" అని జగన్ అన్నారు.

# 62వ రోజుకు నారా లోకేశ్ యువగళం పాదయాత్ర

**అనంతపురం:**

లుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతుంది. ఉమ్మడి అనంతపురం జిలాల్లోని ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర 62 వ రోజు కొనసాగుతోంది. ఇవాళ ఉదయం కూడేరు క్యాంప్ సైట్ నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. సంగమేష్ కాలనీలో స్థానికులతో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. అరవకూరులో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ రోజు 11.45 కమ్మూరు శివార్లలో బిసి సామాజికవర్గీయులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం కమ్మూరు శివార్లలో భోజన విరామం తీసుకుంటారు నారా లోకేష్.మళ్ళీ తిరిగి సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో కమ్మూరు శివారు నుంచి లోకేష్ తన పాదయాత్ర కొనసాగించారు 4.15 గంటలకు పాదయాత్ర శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించారు. ఇక్కడ కోటంక వద్ద స్థానికులతో మాటామంతీ కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6.00 గంటలకు కోటంక గండి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజను చేశారు లోకేష్. రాత్రి 7.30 మార్తాడు వద్దకు చేరుకొని .. విడిది కేంద్రంలో బస చేశారు.మరోవైపు లోకేశ్ పాదయాత్రకు భారీ స్పందన లభిస్తుంది. దారిపొడవునా జనంతో మమేకమవుతున్నారు. స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ.. యువతీయువకులతో అభిమానులతో సెల్ఫీలు తీసుకుంటూ ఉత్సాహంగా ముందుకుసాగుతున్నారు.

## గామాల్లో బలగం ప్రదర్శన

**కోదాడ**

మానవ సంబంధాలను ఆవిష్కరించిన గొప్ప సినిమా బలగం. పల్లె పల్లెన.. ప్రతి గడపల్లో ఉండే నిజమైన సంఘటనలను కళ్లకు కట్టేలా చూపించిన సినిమా.. ఎంతో మంది ఆదరాభిమానాలు పొందుతున్న ఈ సినిమాను ఇప్పుడు గ్రామాల్లో పెద్ద స్క్రీన్ పై ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ గ్రామంలోని బొడ్రాయి బజార్లో ప్రదర్శించారు. అయితే సినిమా చూస్తూ.. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కన్నీరు పెట్టుకున్నారు. గ్రామస్తులతో కలిసి సినిమా ను వీక్షించిన గ్రామ సర్పంచ్ కొంపెల్లిసుజాత వీరబాబు సైతం వారితో భావోద్వేగాన్ని పంచుకున్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ విలువలు మరిచి, స్వార్థాలతో, ద్వేషాలతో చిన్న చిన్న గొడవలకే దూరం అవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుంది అన్నారు.గ్రామంలో విలువలు మరిచి దూరం అవుతున్న కుటుంబాలు ఈ సినిమా చూస్తే కలవాలనే ఆలోచనతోనే బలగం మూవీని ప్రదర్శించామని తెలిపారు.గ్రామస్తులు మరియు పక్క గ్రామాల నుండి ప్రజలు అధికంగా వచ్చి వారి బలగంతో కలిసి బలగం సినిమాను వీక్షించారు. ఆ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చివరి 15 నిమిషాలు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎంతైనా బలగం సినిమా....చూసిన ఆ ఊరు అందరి బలగాలని దగ్గర చేసింది..

## ఎమ్మెల్యే రాజా సింగ్ అరెస్టు

**హైదరాబాద్**

గోషా మహల్ ఎమ్మెల్యే రాజసింగ్ సింగ్ ను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హనుమాన్ జయంతి కార్యక్రమం ర్యాలీ నేపథ్యంలో అరెస్ట్ చేసారు. విశ్వ హిందూ పరిషత్తు, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గౌలిగూడా దేవాలయంనుండి తాడిబాన్ హనుమాన్ దేవాలయం వరకు హనుమాన్ ర్యాలీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాజాసింగ్ ప్రతి సంవత్సరం ర్యాలీ పాల్గొంటూ వస్తున్నారు. ఆ ర్యాలీ పాల్గొనాకుండా ముందస్తుగా అయననుఅరెస్ట్ చేసారు పోలీసులు తీరుపై రాజసింగ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ లో 8వ నిజం పాలన నడుస్తోంది అంటు విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. బండి సంజయ్ ని అరెస్ట్ చేసి జైలు పెట్టారు.. మరోవైపు నన్ను అరెస్టు చేస్తున్నారని విమర్శించారు

## హనుమాన్ జయంతిలో టిడిపి నాయకులు

**కౌతాళం**



కౌతాళం నాయి బ్రహ్మణ సంఘం పిలుపు మేరకు గురువారం హనుమాన్ జయంతి ఉత్సహాల్లో ముఖ్య అతిథులుగా మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు శ్రీ చూడి ఉలిగయ్య హాజరయ్యారు. హనుమాన్ జయంతి సందర్భంగా నాయి బ్రహ్మణ కుల దైవం ఆంజనేయా స్వామి వారిని ఊరేగింపు లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండి ఆయుష్మ ఆరోగ్యలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో నీలకంఠ రెడ్డి,ముకన్న, శివన్న, చిన్న సిద్ధయ్య, లక్కేగోవిందు, యంకొబ,కురువ నాగేష్ , తెలుగు యువత కృష్ణ, షేక్, శ్రీరామ్, అమ్ము వాలీ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తీర్చండి

**బాహ్మణ కొట్కూరు**

గ్రామంలో గత 20 రోజులుగా, త్రాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ వారు ఇంటిపన్నులకు, కొళాయి పన్నులకు ,చెత్త పనులకు, వీటిపై ఉండే శ్రద్ధ త్రాగే నీటిపై శ్రద్ధ చూపకపోవడం, వల్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్య ఇదిగా, ఆసుపత్రి, కేజీ రోడ్, దిగువపాడు సందు, బిస్మిల్లా సందు, చర్చి పలు ఏరియాలలో నీటి సమస్యతో సతమతమవుతున్నారు. కనుక పై అధికారులు ఈ వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్యను తీర్చగలరని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఉంటే పై ఏరియాలో నివసించే ప్రజలు ఖాళీ బిందెలతో కేజీ రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తామని గ్రామ ప్రజలు అధికారులకు హెచ్చరించారు.

## జైలులో కాంగ్రెస్ నేతలను పరామర్శించిన పార్టీ జాతీయ నేతలు

**హైదరాబాద్**

10వ తరగతి పేపర్ లీకేజీ కేసులో చంచల్ గూడ జైలులో రిమాండ్ లో ఉన్న తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎన్ఎస్యూఐ నేత బలమూరి వెంకట్ ను పరామర్శించిన నేషనల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, స్టేట్ ఇంచార్జి సురభి దివేది.నగర అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ గురువారం పరామర్శించారు.
బివి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కేసులకు భయపడే ప్రసక్తి లేదు. జైలులో ఉన్న మా నేతలకు పార్టీ పూర్తిగా మద్దతు ఉంటుంది. లీకేజీ చేసినా వారిపై కేసులు నమోదు చేయకుండా ఆందోళన చేసినా వారిపై అక్రమ కేసులు పెట్టడం దారుణం. తెలంగాణ ప్రభుత్వం లీకేజీల ప్రభుత్వమని అన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# సింహపురి నుంచి మరో అసమ్మతి గళం

**నెల్లూరు :**

నెల్లూరులో రాజకీయాలు ఇప్పుడంతా వైసీపీ వర్సెస్ వైసీపీ అన్నట్టుగా సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు సాధించినా కూడా పార్టీ పరిస్థితి ఇప్పుడు దారుణంగా తయారైంది. తాజాగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.. సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఆసక్తికరంగా మారింది. తనపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ లు పెట్టారని, అలా పెట్టినవారికి సొంత పార్టీ నేతలు మద్దతు తెలపడం సరికాదని అంటున్నారాయన. ఆయన ఆవేదన ఇప్పుడు మరింత వైరల్ గా మారింది. ఇప్పటికే జిల్లాలో ఉన్న సమస్యలు చాలవన్నట్టు... ఇప్పుడు మరో ఎమ్మెల్యే పార్టీలో కలకలం రేపే వ్యాఖ్యలు చేయడం విశేషం. మంగపల్లి జ్యోతిష్ కుమార్‌రెడ్డి అలియాస్ బాబురెడ్డి అనే వ్యక్తి సూళ్లూరుపేట మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ ఉద్యోగి. కిలివేటి సంజీవయ్యే అతడికి ఉద్యోగం ఇప్పించారని అంటారు. అతడు శ్రీహరికోటకు చెందినవాడు. వైసీపీలో చురుకైన కార్యకర్త, కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నా కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థిస్తూ పోస్టింగ్ లు పెడుతుంటాడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. ఇటీవల బాబు రెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో గొడవ మొదలైంది. తనను ఉద్యోగం నుంచి తొలగించిన తర్వాత బాబు రెడ్డి వాట్సప్ లో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఓ మెసేజ్ పెట్టాడు. అందులో స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కూడా విమర్శించాడు. దీంతో ఆ మెసేజ్ వైరల్ గా మారింది. ఆ మెసేజ్ వైరల్ కావడం పోలీసుల వరకు వెళ్లింది. సూళ్లూరుపేట పోలీసులు బాబు రెడ్డిని స్టేషన్ కి తీసుకెళ్లి కొట్టారనే ఆరోపణలు వినపడుతున్నాయి. తనను పోలీసులు తీవ్రంగా కొట్టారంటూ బాబు రెడ్డి ఫొటోలు, వీడియోలను తిరిగి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశాడు. దీంతో ఈ వ్యవహారం మరింత ముదిరింది. వైసీపీ కోసం పనిచేసిన కార్యకర్త ఇలా పార్టీకి వ్యతిరేకంగా మారడంతో స్థానిక నాయకులు కలుగజేసుకున్నారు. చెంగాళమ్మ ఆలయం వద్దకు బాధితుడిని పిలిపించి మాట్లాడారు. బాబు రెడ్డిని కొట్టడం సరికాదంటూ చెంగాళమ్మ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి మండిపడ్డారు. దీంతో వ్యవహారం సంజీవయ్య వర్సెస్ బాబురెడ్డి మద్దతుదారులు అన్నట్టుగా మారింది. ఆ తర్వాత ఎమ్మెల్యే సంజీవయ్య వారి వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారట. తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టిన వ్యక్తిపై ఎందుకు సానుభూతి చూపిస్తున్నారంటూ కోప్పడ్డారట. అయితే బాబురెడ్డికి సజ్జల వర్గం మద్దతు ఉన్నట్టు తెలుస్తోంది. సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డి.. బాబురెడ్డిని ఫోన్లో పరామర్శించారని తెలుస్తోంది. తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా ఫోన్లో పరామర్శించారని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం సంచలనంగా మారింది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యేని విమర్శించిన వ్యక్తికి పార్టీ పెద్దలు సపోర్ట్ గా నిలిచారని ప్రచారం జరుగుతోంది. ఈ ఎపిసోడ్ లో సంజీవయ్య ఇబ్బంది పడుతున్నారు. వైసీపీ కార్యకర్తని పోలీసులు కొట్టారనే విషయం కూడా సంచలనంగా మారింది.

# టీఎస్ పీఎస్సీ క్వాలీఫైడ్ స్టూడెంట్స్ విచారణ

**హైదరాబాద్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు నిందితులను ప్రశ్నిస్తూనే మరోవైపు క్షేత్రస్థాయిలో సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో సిట్ అధికారులు ఏప్రిల్ 4న విచారణ చేపట్టారు. మొత్తం 5 బృందాలుగా ఏర్పడిన అధికారులు మల్యాల మండలంలో గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను ప్రశ్నించారు.గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో దాదాపు 40 మంది అర్హత సాధించినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వారి ఇళ్లకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించారు. అభ్యర్థుల విద్యార్హతలు, గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో వచ్చిన మార్కులు, ఎక్కడ శిక్షణ తీసుకున్నారు, కుటుంబ సభ్యుల వివరాలు, బంధువులు, స్నేహితుల వివరాలను సేకరించారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో నిందితుడిగా ఉన్న రాజశేఖర్ రెడ్డితో అభ్యర్థులకు ఏమైనా స్నేహం, బంధుత్వం ఉందా అనే కోణంలోనూ ఆరా తీశారు.రాజశేఖర్ రెడ్డి స్వగ్రామమైన తాటిపల్లిలోనూ సిట్ అధికారులు విచారించారు. మల్యాల మండలంలో వంద మందికి 100 మార్కులకు పైగా వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో సిట్ అధికారులు మల్యాల మండలానికి చెందిన గ్రూప్-1 అభ్యర్థులపై దృష్టి పెట్టారు. సిట్ అధికారులు ఇప్పటికే 15 మంది నిందితులను ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, కమిషన్ కార్యదర్శి అనితా రాంచంద్రన్, సభ్యుడు లింగారెడ్డి నుంచి నిన్న సిట్ అధికారులు వాంగ్మూలం తీసుకున్న విషయం తెలిసిందే.తెలంగాణలో తీవ్ర కలకలం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్ దర్యాప్తు స్పీడ్ పెంచింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డిని సిట్ అధికారులు ఏప్రిల్ 3న విచారించారు. దాదాపు 3 గంటలపాటు ఆయనను ప్రశ్నించిన సిట్ అధికారులు కీలక విషయాలను నమోదు చేసుకున్నారు. ఈ కేసులో జనార్దన్ రెడ్డి స్టేట్ మెంట్ కీలకం కానుంది. కాన్ఫిడెన్షియల్ విభాగం నుంచి నిందితులు లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ తస్కరించడం నుంచి ప్రశ్నపత్రాల లీక్ వరకు జరిగిన పరిణామాలపై ఆయనను విచారించి వాంగ్మూలం నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే కమిషన్‌లో పనిచేసే ఉద్యోగుల విధివిధానాలు, ఎవరెవరు ఏయే బాధ్యతలు నిర్వర్తిస్తారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణలో పేపర్ లీక్ వ్యవహారం కష్టపడి చదివిన నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టింది. రాత్రింభవళ్లు చదివి.. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించివారైతే తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎవరో చేసిన పాపం, తమకు శాపంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఎలాగైనా సర్కారు కొలువు కొట్టి కుటుంబానికి అండగా నిలబడాలని భావించే వారి వ్యతలు చెప్పుకోలేనివి. భద్రాచలానికి చెందిన భవానీది ఇదే పరిస్థితి. చిన్ననాటి నుంచే దివ్యాంగురాలైన భవాని సరిగా మాట్లాడలేదు, చెవులు కూడా సరిగా వినపడవు. అయినప్పటికీ కష్టపడి చదివి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసింది, మెయిన్స్‌కు అర్హత కూడా సాధించింది. తీరా గ్రూప్-1 పరీక్షలు రద్దు చేస్తున్నామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించడంతో వారి కుటుంబ సభ్యుల బాధలు వర్ణనాతీతంగా మారాయి.

# ఎన్నికలకై ప్రజలు ఎదురు చూస్తున్నారు

**మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**

**చాగలమర్రి**

రాష్ట్రం మొత్తం ప్రజలు ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయి,టిడిపి ని గెలిపించాలని ప్రజలు వేచి చూస్తున్నారని మాజీ మంత్రి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ తెలియజేసారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలను తెలుసుకొని తీర్చేది ఒక్క టిడిపినే ఆమె వివరించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సమస్యలను తీర్చడంలో కాకుండా టిడిపి నాయకులపై,టిడిపి కి ఓటేసిన వారిపై కక్ష సాధింపు చర్యలు,ప్రజలను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలపై తప్ప సమస్యల పరిష్కారాలపై దృష్టి సారించాలేదన్నారు. ఆళ్ళగడ్డలో ఒకే కుటుంబానికి రెండు పదవులు వచ్చిన కూడా ఈ ప్రాంతానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. ప్రజా ప్రతినిధులు గా ఉండి ప్రజల వద్ద కక్కూర్తి పడి పంచాయతి చేసిన,బోర్లు వేసిన,ఉద్యోగాల విషయంలో కూడా అవినీతికి పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. చాగలమర్రి లో వైసీపీ నుండి టిడిపి లోకి వచ్చిన వారిని ఇబ్బందులు పెట్టడం తప్ప అభివృద్ధి పై దృష్టి సారించాలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,నంద్యాల బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, నాయకులు కొలిమి ఉసేన్ వలి, కొలిమి షరీఫ్, మౌలాలి, గఫార్,వేణుగోపాల్ రెడ్డి, అబ్దుల్లా, కొలిమి సోను,వీరంరెడ్డి భాస్కర్ రెడ్డి,జెట్టి నాగరాజు, రామసుబ్బయ్య,నాగుర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండండి

**చాగలమర్రి**



వైద్యం కోసం పల్లెలు, పట్టణం నుంచి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించడం కోసం వైద్యాధికారులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. మండలం పెద్దది కావడంతో ఎవరికి ఎప్పుడు ఎలాంటి వైద్యం అవసరమౌతుందో తెలియదు కాబట్టి వైద్యులు స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవలందించాలన్నారు. వైద్యులు స్థానికంగా ఉండడం లేదని ఎంపీపీ అడిగిన ప్రశ్నకు తాము డీఎంహెచ్ఓతో మాట్లాడి వారికి సమాచారం అందించే ఇలా చేస్తున్నామని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై డీఎంహెచ్ఓతో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి సహాయ సహకారాలతో వైద్యశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు అంజలి, ఇమ్రాన్, సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# కరోనా కేసులతో ఐపీఎల్ కి టెన్షన్

**ముంబై:**

దేశంలో ఓ వైపు ఐపీల్ జోష్ నడుస్తుండగా మరో వైపు కరోనా కేసులు రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఆటగాళ్లకు, జట్టు ఓనర్లకు, సహాయక సిబ్బందికి కొవిడ్ నిబంధనలు జారీ చేసింది. టోర్నమెంట్ జరుగుతున్నప్పుడు వైరస్ వ్యాపించకుండా ఉండేందుకు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే ఈ ఐపీఎల్ లో ఉన్నటువంటి వాటాదారులందరు కూడా మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. అయితే కొన్నిరోజుల క్రితం వందల్లో నమోదైన కేసులు.. ఇప్పుడు వేలల్లో వెలుగుచూస్తున్నాయి. నిన్న ఒక్కరోజే 1,60,742 మందికి కరోనా పరీక్షలు చేయగా 5,335 కేసులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే ముందురోజు ఆ కేసుల సంఖ్య 4,435 గా ఉంది. ఇప్పుడు కొత్త కేసులు క్రమంగా పెరుగుతుండటంతో క్రియాశీల కేసులు 25 వేల మార్కును దాటాయి. మొత్తం కేసుల్లో బాధితుల వాటా 0.06 శాతంగా ఉంది. అలాగే రికవరీ రేటు 98.75 శాతంగా ఉంది.తాజాగా కరోనా వల్ల ఆరుగురు మరిణించినట్లు తెలిపింది. దీంతో మృతుల సంఖ్య 5,30,929 కి చేరుకుంది. ఇప్పటిదాక దేశంలో 220.66 కోట్ల టీకా డోసులు పంపిణీ అయ్యాయి. అయితే కరోనా కేసులు మళ్లీ పెరగడానికి చీ::.1.16 వేరియంట్ కారణమై ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. వైరస్ లో ఎప్పటికప్పుడు మ్యూటేషన్లు జరగడం వల్ల కొత్త కొత్త వేరియంట్లు పుట్టుకొస్తూనే ఉంటాయని చెబుతున్నారు.

# అన్యమత గిరిజనులకు రిజర్వేషన్లు ఇవ్వోద్దు

**విశాఖపట్నం**

మతం మారిన గిరిజనులకు రిజర్వేషన్లు వర్తింపజేయకుండా చట్టం తేవాలనీ జనజాతి సురక్ష మంచ్ డిమాండ్ చేస్తోంది. విశాఖ నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనజాతి సురక్ష మంచ్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూర్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఏప్రిల్ 9వ తేదీన జన జాతి సురక్ష మంచ్ ఆధ్వర్యంలో మతం మారిన వారికి రిజర్వేషన్ లు వద్దంటూ భారీ ర్యాలీ ఇంకా సభ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ మహారాలిలో వేలాదిమంది గిరిజనులు పాల్గొనున్నట్లు తెలిపారు.

# కంటోన్మెంట్ లో కన్ఫ్యూజన్

**హైదరాబాద్ :**

కంటోన్మెంట్ కీలక నేతలతో బీఆర్ఎస్ ముఖ్యుల భేటీఅనారోగ్యంతో ఇటీవలే సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గద్దం సాయన్న కన్నుమూశారు. దీంతో ఆ నియోజకవర్గంపై అధికారపార్టీ బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ఏడాది చివర్లో షెడ్యూల్ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో.. కంటోన్మెంట్‌లో పార్టీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఎన్నికలకు సమాయత్తం అయ్యే క్రమంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తోంది బీఆర్ఎస్. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గులాబీ నాయకులతో సమావేశం అయ్యారు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్. ఆశావహులుగా ఎవరైతే ఉన్నారో వారిని సమావేశానికి పిలిచారు. కంటోన్మెంట్‌లో ఆత్మీయ సమావేశాల నిర్వహణపై వారితో మాట్లాడారు మంత్రి. కానీ.. సమావేశంలో ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యిందని చెబుతున్నారు. మంత్రి తలసాని నిర్వహించిన సమావేశానికి దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందితతోపాటు.. కంటోన్మెంట్ బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్, వివిధ కార్పరేషన్లకు ఛైర్మన్లగా ఉన్న గజ్జెల నగేష్, మన్నె క్రిశాంక్‌లను పిలిచారు. జిల్లా బీఆర్ఎస్ ఇంఛార్జ్ హోదాలో సమావేశంలో పాల్గొన్నారు దాసోజు శ్రవణ్. వచ్చే ఎన్నికలకు ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలి.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన పనులేంటి.. తదితర అంశాలను చర్చించినట్టు తెలుస్తోంది. అయితే సమావేశం ఆసాంతం చాలా వాడీవేడిగా సాగినట్టు ప్రచారం జరుగుతోంది. ఎవరికి వారు టికెట్ తమకే కావాలని పట్టుబట్టడంతో సమావేశంలో ఏ అంశంపైనా ఏకాభిప్రాయం కుదరలేదని టాక్. దీంతో ఆత్మీయ సమావేశాల నిర్వహణ ఎలా అన్నది పార్టీ పెద్దలకు పెద్ద ప్రశ్నగా మారింది. కార్యక్రమాలు సరే.. ముందు నియోజకవర్గం ఇంఛార్జ్ ఎవరో తేల్చాలని నాయకులు డిమాండ్ చేసినట్టు సమాచారం.గులాబీపార్టీలో మొదటి నుంచీ ఉన్న తమను ఇంఛార్జ్‌గా ప్రకటించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెల నగేష్ పట్టుబట్టినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ విషయంలో ఇద్దరు నాయకులు పార్టీతో తమకున్న అనుబంధాన్ని, చేసిన కార్యక్రమాలను ఏకరవు పెట్టడంతో చర్చ వేడెక్కినట్టు తెలుస్తోంది. వాళ్లిద్దరూ సరే.. మరి నా సంగతేంటి అని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారని చెబుతున్నారు. కంటోన్మెంట్‌లో తన తండ్రి ఎమ్మెల్యేగా చేయడంతో.. ఆ సీటును తనకే ఇవ్వాలని.. ఇంఛార్జ్‌గానూ తన పేరునే ప్రకటించాలని సాయన్న కుమార్తె లాస్య నందిత మంత్రి తలసానిని కోరినట్టు టాక్. ఇలా ఎవరికి వారు తమ వాదన వినిపించడంతో సమావేశం నిర్వహించిన పార్టీ నేతలకు ఏం తోచలేదని.. చివరకు అంతా కలిసి పనిచేయాలని సూచించి సమావేశం ముగించేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందే అభ్యర్థి ప్రకటన ఉంటుందని తేల్చేయడంతో సమావేశానికి వచ్చిన నలుగురు నేతలు ఉస్సూరు మన్నారు. తొలి సమావేశమే హాట్ హాట్‌గా సాగడంతో.. పరిష్కారం ఇక పార్టీ పెద్దల చేతిలోకి వెళ్లినట్టు అయ్యింది. ఆశావహులుగా ఉన్న నలుగురిలో ఒకరిని ఇంఛార్జ్‌ను చేస్తారా లేక కొత్త వారిని తెరపైకి తెస్తారా అనేదానిపై గులాబీ శిబిరంలో ఉత్కంఠ నెలకొంది

# కారు, అక్టీవా ఢీ-ఇద్దరికి గాయాలు

**గుడివాడ**



డైవర్ నిద్రమత్తులో రాంగ్ రూట్లో నడిపిన కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. కైకలూరు నుండి విజయవాడలోని గుణదల మేరీ మాత కొండకు దైవదర్శనం కోసం పాదయాత్రగా 20 మంది నడిచి వెళుతుండగా ప్రమాదం జరిగింది. వారిలో నవీన్ (17) అక్షయ్ (23) యువకులు యాక్టివా వాహనం మీద పాదయాత్రగా వెళుతున్న వారందరికీ అల్పాహారం ప్యాకెట్లు ఇచ్చుకుంటూ వెళ్తున్నారు. గుడివాడ విజయవాడ రోడ్డులో డీమార్ట్ వద్ద రాంగ్ రూట్ లో వేగంగా వచ్చిన కారు యువకుల వాహనాన్ని ఢీ కొట్టింది. సుమారు 100 మీటర్ల దూరం యాక్టివా వాహనంతో పాటు యువకులను ఈడ్చుకు రావడంతో యువకులు తీవ్ర గాయాలయ్యాయి. కారు బెలూన్లు ఓపెన్ కావడంతో కారు నడిపే వ్యక్తికి ఎటువంటి గాయాలు కాకపోగా భయంతో అక్కడి నుంచి పారిపోయినట్లు బాధితుల బంధువులు తెలిపారు. 108 వాహనంలో యువకులను గుడివాడ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# కోటిమందికి కంటి పరీక్షలు పూర్తి

**సదాశివపేట**

ఈరోజు ఒక గొప్ప సుదినం ఈరోజుతో కోటి మందికి కంటి పరీక్షలు పూర్తి అయిన రోజని మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. సదాశివపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. కోటి పరీక్షలు పూర్తయిన సందర్భంగా బెలూన్లను గాల్లో ఎగురవేసారు. జనవరి 18 2023న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అయింది. కంటి వెలుగు కోటి పరీక్షలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేక్ కటింగ్ చేసారు. మంత్రి మాట్లాడుతూ సదాశివపేట లో ఈ కార్యక్రమం జరపడం హర్షణీయం ముఖ్యమంత్రి ఏ ఒక్కరికీ కూడా కంటి బాధ వుండకూడదు అని కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ప్రపంచంలోనే మొదటి స్థానంలో కంటి వెలుగు కార్యక్రమంలో తెలంగాణ వుంది. మన ఇంటికి వైద్యులు వచ్చి పరీక్ష చేసి కంటి వెలుగును ఇస్తున్నారు. ప్రతి పక్షాలు సైతం మెచ్చుకున్న పథకం కంటి వెలుగు పథకమని అన్నారు. ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని తమ రాష్టాలలో అమలు చేసే యోచనలో వున్నారు. కంటి వెలుగు ప్రారంభించి నేటితో 50 వ రోజు 1500 బృందాలతో కోటి పరీక్షలు పుర్తినయ్యాయి . ముఖ్యమంత్రి లక్ష్యం ఒక్కటే రాష్టం ఎవ్వరూ కంటి సమస్యతో బాధపడకుండా వుండాలి. కళ్యాణ లక్ష్మి, అసర పెన్షన్, కంటి వెలుగు పథకాలను కుటుంబంలో ఒక్కడిగా వుంటు పూర్తి చేశాడు ముఖ్యమంత్రి. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని పంపి నిటి కొరతను తీర్చాడు. సంక్షేమ పథకాలు అందని ఇల్లు రాష్టం లేదు అంటే విశేషం అని అన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**వనపర్తి**

నాలుగున్నర లక్షల మంది పదో తరగతి విద్యార్థుల భవిష్యత్ ను ప్రశ్నార్ధకం చేస్తూ ఎంపీగా, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ బండి సంజయ్ స్వయంగా పదో తరగతి ప్రశ్నపత్రాలను లీక్ కుట్రలో పాల్గొని దొరికిపోయిన నేపథ్యంలో వనపర్తి అంబేద్కర్ చౌరస్తా లో బీఆర్ఎస్ నేతలు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసారు. కేవలం ప్రభుత్వాన్ని బద్ నాం చేసి రాజకీయ లబ్ది పొందాలన్న ఉద్దేశంతో బీజేపీ తెలంగాణ మీద చేసిన కుట్రలను ప్రజలు గమనించాలని, కుట్రదారులను కఠినంగా శిక్షించాలని, బండిని బీజేపీ బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైభవంగా సీతారామ స్వామి కళ్యాణం

**బద్వేలు**

కడప జిల్లా బద్వేలు మైదుకూరు ప్రధాన రహదారి సగిలేరు బ్రిడ్జి నంది పల్లె వద్ద శ్రీ పాండురంగ స్వామి ఆచలానంద సన్నిధి ఆశ్రమంలో గురువారం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి విరివిగా పాల్గొన్న భక్తులు, కార్యక్రమ అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన ప్రసాద్ అన్న కార్యక్రమం ఏర్పాటుకార్యక్రమ అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులు, ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర దిగంబర సిద్ధి లింగేశ్వర అన్నపూర్ణాదేవి శ్రీ గాయత్రీ దేవి, శ్రీ సంకటహర నవరత్న పంచముఖ ఆంజనేయస్వామి వార్ల దేవాలయాలు కొలువై ఉన్నాయివాళ్ల దేవాలయాలు కొలువై ఉన్నాయి.

## విద్యార్థులపై చిత్తశుద్ధి లేదు

**మదనపల్లె**

రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పై చిత్తశుద్ధి లేదని అన్నమయ్య జిల్లా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్ బాషా విమర్శించారు. నేడు మదనపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు షంషీర్, ఇంతియాజ్, దొరస్వామినాయుడు, రఘుపతి, ఎస్.ఏ.మస్తాన్, ఖాన్, నజీర్, హరిబాబు, గిరీష్, బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నా పాఠశాలలకు సెలవులు ఇవ్వడం లేదన్నారు. ఆదివారాల్లోనూ స్పెషల్ క్లాసుల పేరిట విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## పోలీసులపై దాడి జరగలేదు

**గూడూరు**

సోషల్ మీడియాలో వస్తున్న దక్కిలి ఎస్సై నాగరాజు పై స్మగ్లర్ల దాడి సమాచారాన్ని ఎవరు నమ్మవద్దని ఎస్ఐపై ఎవరు స్మగ్లర్లు దాడి చేయలేదని పోలీసు జీపు అదుపు తప్పి ఎస్ఐ ని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజున రాబడిన సమాచారం మేరకు దక్కిలి ఎస్సై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారు ఎస్ ఐ ను చూసి వెను తిరిగి వెళు తుండగా ఆ వాహనాన్ని ఎస్సై వెంబడించారని అన్నారు . వజ్జవారి పల్లి గ్రామం వద్ద ఎస్సై కారులో వారిని ఇద్దరిని పట్టుకోగా వెంటనే రాపూర్ ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని రన్నింగ్ లో ఉన్న జీపులో నుంచి దూకి ముద్దాయిలను పట్టుకునే ప్రయత్నం చేస్తుండగా రన్నింగ్ లో ఉన్న పోలీసు జీపు దక్కిలి ఎస్ఐపై దూసుకుపోవడంతో ఎస్సై కి గాయాలయ్యాయని తెలిపారు . సోషల్ మీడియాలో వస్తున్నట్లుగా స్మగ్లర్లు దాడి చేయలేదని ఇటువంటి అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## భర్త హత్య

**పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం దిగమర్రు లో ఆస్తి కోసం భర్తని భార్య కుమారులతో కలిసి చంపిన దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పితాని రాంబాబు (56) రెండు పెళ్లిళు చేసుకుని మొదటి భార్య వరలక్ష్మి విడిచి రెండవ పెళ్లి విజయలక్ష్మి నీ పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య వరలక్ష్మి కువైట్లో ఉండడంతో రెండవ భార్య విజయలక్ష్మి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె, రెండవ భార్యకు ఇద్దరు కొడుకులు అయితే ఇటీవల రెండో భార్య కుటుంబంతో స్వల్ప తగాదా చోటు చేసుకోగా రాంబాబు ఆస్తిలో నీకు నీ కుటుంబానికి ఇంకా వాటా ఇచ్చేది ఏమీ లేదంటూ అన్నాడని దీనితోనే రెండో భార్య ఆమె ఇద్దరు కుమారులు ఆమె తల్లి నలుగురు కలిసి పితాని రాంబాబు ను ఇంటిలో ఇనుప రాడ్ తో కొట్టి చంపేశారని. రాడ్డును కాలవలో పాడవేశారని మొదటి భార్య కుటుంబ సభ్యులు కుమారుడు సురేష్ ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ పరిశీలించారు

## జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లు

**పాలకొల్లు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో నిలిచిపోయారని జడ్పీ చైర్మన్ ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ అన్నారు.గాంధీబొమ్మల సెంటర్లో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో 15వేల సచివాలయాల్లో మీ భవిష్యత్తు ఎలా ఉందని అడిగితే ప్రజలు జగనన్న మా భవిష్యత్తు అని చెప్పడంతో ఈ కార్యక్రమం రూపకల్పన చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెనీ ఆనంద ప్రకాష్ ఎడ్ల తాతాజీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారాచూట్ ట్రైనింగ్‌లో కిందపడి కమాండో గోవింద్ మృతి

**విజయనగరం**

చీపురుపల్లి మండలం పర్ల గ్రామంలో విషాదం నెలకొంది. నేవీ ఉద్యోగి మరణంతో ఆ మండలం ఒక్కసారిగా కన్నీరు పెట్టుకుంటోంది. దేశ రక్షణలో భాగమవుతాడనుకు బిడ్డ ఇలా తిరిగి వస్తారనుకోలేదంటున్నారు బంధువులు .పారాచూట్ ట్రైనింగ్లో జరిగిన ప్రమాదంంలో చీపురుపల్లి నేవీ ఉద్యోగి చందక గోవింద్ దుర్మరణం చెందారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన నేవీ ఉద్యోగి చందక గోవింద్ విశాఖ నేవల్ బేస్లో ఉద్యోగం చేస్తున్నారు. పారాచూట్ విభాగంలో పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ట్రైనింగ్లో భాగంగా చేసిన కార్యక్రమంలో ప్రమాదం జరిగింది.ట్రైనింగ్లో భాగంగా గోవింద్ కోల్ కత్తాలో హెలికాప్టర్ నుంచి దూకి కొంత దూరం వెళ్లిన తర్వాత పారాచూట్ను ఓపెన్ చేయాలి. అయితే దూకేంతవరకు అంతా బాగానే ఉన్నప్పటికీ మార్గ మధ్యలో ఏం జరిగిందో తెలియదు కానీ.. పారాచూట్ తెరుచుకోలేదు. అంతే అతి వేగంగా కిందిపడిపోయారు



గోవింద్.ప్రమాదానికి సంబంధించిన వీడియోను కూడా నేవీ విడుదల చేసింది. హెలికాప్టర్లో సహచరులతో హుషారుగా కనిపించారు గోవింద్. ట్రైనింగ్లో భాగంగా ముందు ఒక్కొక్కరు హెలికాప్టర్ నుంచి బయటకు దూకారు. రెండో దశలో వారి ఇద్దరిద్దరు కలిసి దూకి కొంత దూరం ట్రావెల్ చేసిన తర్వాత విడిపోవాలి. ఆ క్రమంలో పారాచూట్ ఓపెన్ చేయాలి.రెండోదశ ట్రైనింగ్ తీసుకుంటున్న టైంలోనే ప్రమాదంజరిగింది. తన సహచరుడు చేతులు పట్టుకున్న వీడియోను నేవీ విడుదల చేసింది. అలా కాసేపు ఇద్దరూ చేతులు పట్టుకొని కొంత టైం తర్వాత గోవింద్ చేతులను సహచరుడు వదిలేశారు. అలా వదలేసిన తర్వాత గోవింద్ పారా చూట్ సాయంతో సేఫ్ల్యాండ్ అవుతారని అంతా అనుకున్నారు.మార్గ మధ్యలో ఏం జరిగిందో తెలియదు కానీ.. గోవింద్ క్రాష్ ల్యాండింగ్ అయ్యారు. పారాచూట్ తెరుచుకోకపోవడంతో వేగంగా నేలపై పడి గాయలపాలయ్యారు. తీవ్ర గాయాలపాలైన ఆయన్ని బార్జోరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే మరణించినట్టు వైద్యులు ప్రకటించారు.బుర్ద్వాన్ జిల్లాలోని పనాగడ్ ఎయిర్ఫోర్స్ స్టేషన్లో పారా ట్రూపర్స్ ట్రైనింగ్ టీంలో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. పారా ట్రూపర్స్ బృందంలో సభ్యుడైన గోవింద్... హెలికాప్టర్ నుంచి సాధారణ డ్రాప్ సమయంలో అదృశ్యమైనట్టు ఇండియన్ నేవీ తెలిపింది. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్టు పేర్కొంది.గోవింద్ మృతితో పర్ల గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా బోరున విలపిస్తున్నారు. స్నేహితులు, బంధువులు వారిన ఓదారుస్తున్నారు. రేపు (శుక్రవారం) సాయంత్రానికి కమాండో గోవింద్ మృతదేహం స్వస్థలానికి వస్తుందని అధికారులు చెబుతున్నారు.

# ఆటవీ సిబ్బందికి ఎక్స్ గ్రేషియా ప్రకటన

**హైదరాబాద్**

అరణ్య భవన్ లో అటవీ అధికారుల సంఘాల సమావేశం జరిగింది. ఇటీవల విధి నిర్వహణలో భాగంగా అసాంఘిక శక్తుల దాడుల్లో అటవీ సిబ్బంది చనిపోతే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సమావేశంలో ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా ప్రకటనపై హర్షం, సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అటవీశాఖ అధికారులు, ముఖ్యమంత్రి కేసీఆర్ కు అటవీశాఖ ఉద్యోగ సంఘాలు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.
తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజా రమణా రెడ్డి మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులు,ఇతర ఉగ్రవాదుల దాడుల్లో అమరులైన అటవీ శాఖ అధికారులకు దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రభుత్వం జీవో ఇచ్చింది. అటవీ అధికారులకు ఇది ఆత్మస్థైర్యాన్ని పెంచింది.. ఇంతటి ఎక్స్ గ్రేషియా ఎక్కడా లేదు. ఇలాంటి జీవో ఇచ్చినందుకు సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు. రానున్న రోజుల్లో ఫారెస్ట్ ఆఫీసర్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నారు. అటవీశాఖ అధికారులకు గన్స్ కూడా ఇస్తామనే హామీ ఉంది. దాదాపు 5 వేల మంది అటవీశాఖ అధికారులు ఈ జీవో వర్తిస్తుంది. ఇలాంటి జీవో ఇచ్చినందుకు సీఎం కేసీఆర్ మరోసారి మా అటవీశాఖ అధికారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు, అంతేకాదు ఈ జీవో ఇప్పించినందుకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీఎఫ్ డోబ్రియల్, సీఎస్ శాంతి కుమారి కి కృతజ్ఞతలని అన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్నమహిళా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరం

**హైదరాబాద్:**

సమాచార పౌర సంబంధాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో మహిళా జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరంలో ఇప్పటివరకు 267 మహిళా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళా జర్నలిస్టుల కు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా జర్నిలిస్టులకు మాస్టర్ హెల్త్ చెక్అప్ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసింది.ప్రతి రోజు ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించే మాస్టర్ హెల్త్ చెకప్ లో రక్త పరీక్ష (అ.ః.ఖ), బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, విటమిన్ ః12, ఆ3 మొదలైనవి, ఇఅఉ, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మెర్ వంటి రోగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి, స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్, డెంటల్ పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు చేస్తున్నారు. అదేరోజు పరీక్షల నివేదికలను అందచేస్తున్నారు. ఏప్రిల్ 9 వ తేదీ వరకు ఈ ఆరోగ్య శిబిరం పనిచేయనున్నది. మహిళా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు. వైద్య అధికారులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల స్వీయ పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. ఈ విధానం పట్ల పరీక్షలు చేయించుకున్న మహిళా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అరెస్టు చేసిన జర్నలిస్ట్ ప్రశాంత్ ను విడుదల చేయాలి

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం పాత్రికేయుల మీద పెడుతున్న తప్పుడు కేసులు మీద విచారణ చెపట్టి జర్నలిస్టుల కు రక్షణ కల్పించాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం డిమాండ్ చేసింది. వరంగల్ జిల్లా హెచ్ఎంటీవీ స్టాఫ్ రిపోర్టర్ ప్రశాంత్ మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక తప్పుడు కేసులు పెట్టి అతన్ని మానసికంగా శారీరకంగా హింసిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆరోపిస్తూ మానవ హక్కుల కమిషన్ లొ ఫిర్యాదుచేశారు. పదవ తరగతి హిందీ ప్రశ్న పత్రం శివగణేష్ అనే వ్యక్తి ద్వారా లీకై చాలామంది వ్యక్తులకు వాట్సఅప్ ద్వారా అందిందని జర్నలిస్ట్ కప్పర ప్రసాద్, విటల్, సంపత్, బాగిలిసత్యం, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు మురళి పేర్కొన్నారు. జర్నలిస్టు వృత్తి నిర్వహణలో భాగంగా ప్రశాంత్ అనే జర్నలిస్టు తనకు అందిన సమాచారం వివిధ మీడి యా గ్రూపులతొ పాటు తనకు పరిచయం ఉన్నరాజకీయ, ప్రతిపక్ష నాయకులకు వాట్సఅప్ లో షేర్ చేశాడని తెలిపారు. పదవ తరగతి హిందీ ప్రశ్న పత్రం లీకేజీ అంశం అప్పటికే టీవీ9 తొ పాటు అనేక టీవీ ఛానల్ లో ప్రసారమైందన్నారు. 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ అనేది ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వలన జరిగిందన్నారు. శివ బాలాజీ అనే వ్యక్తి ద్వార లీకైనా పరీక్షాపత్రం జర్నలిస్టు ప్రశాంత్ వృత్తి ధర్మంలో భాగంగా ఈ విషయం అందరికీ తెలియజేశాడే తప్పఇతనికి ఎగ్జామ్ పేపర్ లీకేజ్ కి ఎటువంటి సంబంధంలేన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేసారు. జర్నలిస్ట్ ప్రశాంత్ కు అతని కుటుంబ సభ్యులకు అన్నిరకాలుగా రక్షణ కల్పించాలని, అతన్ని విడుదల చేసేలా పోలీస్ యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని విన్నవించారు.

## ఏప్రిల్ 10న కలెక్టర్ కార్యాలయల ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరసన దీక్షలు

**హైదరాబాద్ :**

;ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీన సోమవారం ఉదయం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు నిరసన దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తెలిపింది. ఈ దీక్షలో పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని టీఎస్ జి ఆర్ ఇ ఎ జి.దామోదర్ రెడ్డి, ప్రభుత్వ పెన్షనర్స్ దారుల జేయేసి చర్మెన్ కే లక్ష్మయ్యలు పిలుపునిచ్చారు. నేడు టిఎన్జి రాష్ట్ర కార్యనిర్వాక వర్గ సమావేశం హైదరాబాదులోని బడి చౌడిలోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి అధ్యక్షులు జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, టీఎస్ జి ఆర్ ఇ ఎ ట్రెజర్ రాజేందర్ బాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని పెన్షనర్స్ అందరికీ క్యాష్ లెస్ మెడికల్ ట్రీట్మెంట్ ను అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో కల్పించాలని, పెన్షనర్స్ అందర్నీ ఆదాయపు పన్ను నుండి మినహా ఇంపు ఇవ్వాలని, మూడు డిఏ లను వెంటనే ప్రకటించి బకాయిలు విడుదల చేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్ ను 15 సంవత్సరములకు బదులుగా 12 సంవత్సరాలకే పరిమితం చేయాలని ప్రతినెలా ఒకటో తేదీని పెన్షన్లు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్,ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కౌతాళం**

కౌతాళం మండలంలో రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా వైసీపీ నాయకులు ప్రహల్లద ఆచారి మరియు నాయకులు హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీ చౌదరి బసవ , ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు మసీదులో మగరీబ్ నమాజ్ అనంతరం విందులో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చౌదరీ బసవ మరియూ నాయకులూ మాట్లాడుతూ ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉంది.ఈ నెలలో సూర్యోదయ సమయంలో సహరి నుంచి సూర్యాస్తమయం సమయంలో జరిగే ఇఫ్తార్ వరకు మంచి నీళు ్ళ సైతం తాగకుండా ఎంతో కఠినమైన భక్తితో ఉపవాసం ఉంటారు.అలాంటి భక్తులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, తిక్కాయ, రమేశ్, సమాద్, రజహమద్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## బాధిత రైతుకు ఆర్థిక సహాయం అందజేత

**తుగ్గలి**



గుడిసె దగ్ధం కావడంతో మూగజీవాలను పోగొట్టుకున్న బాధిత రైతు గొర్ల రామన్నకు గ్రామ ప్రజలు బుధవారం రోజున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాలలోకి వెళ్ళగా ఈ నెల మూడవ తేదీ రాత్రి శభాష్ పురం గ్రామ పంచాయతీ పైచింతల కొండ గ్రామంలో గొర్ల రామన్న అను రైతుకు సంబంధించిన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో ఆ రైతుకు సంబంధించిన రెండు ఎద్దులు,ఎనిమిది మేకలు మరియు దాదాపుగా 50 కోళ్లు కాలిపోయాయి.. .ఆ రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శభాష్ పురం గ్రామానికి చెందిన మాల రంగస్వామి( ఉయ్యాల),మాల చెన్న కేశవులు,మాల రవి,అదేవిధంగా టిడిపి నాయకులు గంగసాని ఆదినారాయణ గంగసాని మోహన్ సూరన్న మైల గోవిందు తలారి రామనాయుడు మరి కొంతమంది రైతులు పోయి ఆర్థిక సాయం చేసారు.

## అందుకే జలదీక్షకు అనుమతి ఇవ్వలేదు

**నెల్లూరు**

రూరల్ ఎం.ఎల్.ఏ.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జల దీక్ష కు అనుమతి కోరారు. చిన్న రహదారి కావడంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అందుకే అయన చేపట్టాలని చూసిన జల దీక్షకు ఎందుకు పోలీస్ పర్మిషన్ ఇవ్వలేదని నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి వివరణ ఇచ్చారు. మరోవైపు, పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ జామ్ వల్ల వాహనాలు నిలిచిపోతే విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతారు. చెరువు వద్దకు మద్దతుదారులు ఎక్కువగా వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఎమ్.ఎల్ ఏ.ఆరోగ్యం దృష్టా .దీక్ష మంచిది కాదు. అందుకే అనుమతి ఇవ్వలేదని అయన అన్నారు.

## టీడీపీ లో భగ్గుమన్న విబేధాలు

**గన్నవరం**

గన్నవరం టీడీపీలో విబేధాలు భగ్గుమన్నాయి. మాజీ ఎంపీ, మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే ఎదుటే హైవే పై టీడీపీ కార్యకర్తలు బాహాబహి కి దిగారు. ఈ నెల 12,13,14వ తారికుల్లో జిల్లాలో చంద్రబాబు పర్యటనలో భాగంగా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లోని టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి నాయకులు కార్యకర్తలు హజరయ్యారు. ఈ సందర్భంగా కొంతమంది కార్యకర్తలు ఏ కార్యక్రమానికి మమ్మల్ని పీలవటం లేదనిఅసహనం వ్యక్తం చేసారు. కార్యకర్తల సమావేశం అనంతరం బాహాబహికి దిగి కొట్టుకోబోయారు. ఈ నేపథ్యంలో మాజీఎంపి కొనకళ్ల.నారాయణ, కొల్లు రవీంద్ర, బోడె.ప్రసాద్ అసహనంతో కారు ఎక్కి వెళ్లిపోయారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

**చాగలమర్రి**



చాగలమర్రి పట్టణంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకర్ రెడ్డి , జిల్లా ఫ్లెయింగ్ స్క్వాడ్ రఘురామిరెడ్డిలు గురు వారం పరిశీలించారు. పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికల, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలల్లోని కేంద్రాలను పరిశీలించారు. ఈ. సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ మాట్లాడుతూ పరీక్షా సమయంలో బయటి వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు పరీక్షా కేంద్రాల సమీపానికి రాకుండా విధినిర్వహణలో ఉన్న పోలీసులు పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమణయ్య పాల్గొన్నారు.

# కర్ణాటకతో పాటు తెలంగాణలో ప్రచారం

**హైదరాబాద్ :**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ.. అదే సమయంలో తెలంగాణలోను సమాంతరంగా ప్రచారం చేయాలని నిర్ణయిం?కుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు ప్రతీ నెలా ఒక అగ్రనేత తెలంగాణలో పర్యటించేలా భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ప్రధాని నరేంద్రమోడీ, హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్, పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా తో సహ ముఖ్యనేతలంతా రాష్ట్రంలో తిరిగేలా వ్యూహం రచిస్తోంది.కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసి ఫలితాల ప్రకటన తర్వాత కేంద్ర మంత్రులు, ముఖ్య నేతలు,భాజపా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు తెలంగాణాలో మకాం వేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తిరిగి ప్రచారం నిర్వహించేలా ప్లాన్ రెడీ చేసుకున్నారు. ఈ నెల 8 న ప్రధాని మోడీ తెలంగాణ వస్తున్నారు. ఆధునీకరించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రారంభం, సికింద్రాబాద్-తిరుపతి నడుమ ప్రవేశపెడుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇతర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంఖు స్థాపనలు చేస్తారు. సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే బహిరంగసభలో అయన ప్రసంగిస్తారు.అసెంబ్లీ ఎన్నికలు,భవిష్యత్ ప్రణాళికలపై ప్రధాని రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశం చేయనున్నారు.హైదరాబాద్ పర్యటన ముగించుకుని తిరిగి ఢిల్లీ వెళ్లే ముందు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారు. మే నెలలో అమిత్ షా పర్యటిస్తారని భాజపా రాష్ట్ర నాయకులు చెబుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణకు పొరుగున ఉన్న రాయచూర్, బీదర్, గుల్బార్గా, సింధనూర్, కొప్పోల్ వస్తారని పనిలో పనిగా తెలంగాణలోనూ పర్యటించేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. వచ్చే నెలలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కూడా రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల వేడి మొదలయ్యాక కేంద్రమంత్రులు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ప్రచారం నిర్వహించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఒక్కో కేంద్ర మంత్రికి ఒక్కో జిల్లా ప్రచార బాధ్యతలను కట్టబెట్టేలా వ్యూహం రచిస్తున్నట్టు- సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలు జీహెచ్ఎం సి ప్రాంతాల్లో అగ్రనేతలను పెద్ద ఎత్తున మోహరించేందుకు సిద్ధమవుతోంది. భాగ్యనగరం లో 13 రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఉండడంతో ఆయా రాష్ట్రాల మంత్రులు ముఖ్య నేతలను ఇక్కడికి రప్పించి ఆత్మీయ సమావేశాలను నిర్వహించాలన్న ఆలోచనతో పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బంగా, పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు ఎప్పుడో ఇక్కడికి వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. వారి ఓట్ల కోసం ప్రత్యేక వ్యూహంతో రంగంలోకి దిగనున్నారు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంటే తెలంగాణలోనూ ప్లస్ అవుతుంది. అందుకే సమాంతరంగా కర్ణాటకతో పాటు తెలంగాణలోనూ ప్రచారం చేస్తూ.. ఆ టెంపోను కొనసాగించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలి కాలంలో బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణపై పెద్దగా దృష్టి పెట్టడం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ ఇక నుంచి మాత్రం ... తెలంగాణలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు.

# రుషి కొండలో ప్రభుత్వ పనులు చేస్తే తప్పేంటీ

**విజయనగరం:**

విశాఖలోని రుషికొండ మీద తన ఇల్లు.. డిప్యూటీ స్పీకర్ అక్రమ కట్టడాలో, లేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమ కట్టడాలో లేవని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అభివృద్ధి కోసమని ప్రభుత్వ కట్టడాలు కడితే తప్పేమిటని ప్రశ్నించారు. విజయనగరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం చంద్రబాబు విశాఖపట్నంలో ఆవేశం, ఆవేదనతో మాట్లాడారని అన్నారు. ఎంతసేపూ ముఖ్యమంత్రిని ఆడిపోసుకోవడం, నిందలు వేయడమే చంద్రబాబు పనిగా ఉందని విమర్శించారు.చంద్రబాబు ఉత్తరాంధ్ర జిల్లాల కోసం ఏ కార్యక్రమాన్ని అయినా చేశారా..? అని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. 'మా పని అయిపోయిందంటున్నారు. మా పని అయిపోయిందో, మీ పని అయిపోయిందో ఏడాదిలో తెలిసిపోతుంది. ఇప్పటికే మీ పని అయిపోయింది.. ఎక్కడో కొద్దోగొప్పో మిగిలి ఉన్నా అది త్వరలోనే అయిపోతుంద'ని చెప్పారు. బాధ్యత గల రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి చులకనగా మాట్లాడకూడదని, మైకు ఉంది కదా అని ఇష్టానుసారం మాట్లాడితే ప్రజల హర్షించారని తెలిపారు. 'రుషికొండను బోడికొండ అంటున్నారు. రుషికొండలో ఏం జరుగుతోంది.. ప్రభుత్వ కట్టడాలు జరుగుతున్నాయని ఒకటికి పదిసార్లు చెప్పాం. అభివృద్ధి చేయడం తప్పా? ఏ ప్రైవేట్ కట్టడాలో, బొత్స సత్యనారాయణ ఇల్లో, డిప్యూటీ స్పీకర్, జగన్ మోహన్‌రెడ్డి ఆక్రమణలు చేయడం లేదు కదా? అన్నారు.ప్రభుత్వ పనులు చేస్తే తప్పేముంది. విశాఖలో ప్రజల ప్రయోజనం కోసం పని జరగకూడదా?' అని ప్రశ్నించారు. ఇక్కడ ఐటీ పరిశ్రమ రాజశేఖరరెడ్డి హయాంలో తీసుకొచ్చామని, ఎవరి హయాంలో భూములు కేటాయింపులు అయ్యాయో ఒకసారి తెలుసుకోవాలన్నారు. అది నాలుకా, తాటిమట్టా? అని చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. 'ఫార్మాసిటీ ఎవరి హయాంలో వచ్చింది? నువ్వు తీసుకొచ్చావా? శిలాఫలకం ఉంటుంది చూడండి. పోనీ.. మీరొచ్చిన ఐదేళ్లలో అక్కడ బుగ్గి అయినా వేశారా? అందరికీ వాస్తవం తెలుసు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి జరిగిందంటే.. దివంగత రాజశేఖరరెడ్డి హయాంలోనే.. దానిని పూర్తి చేస్తున్నది జగన్ మాత్రమే.' అని అన్నారు.టీడీపీ హయాంలో పేదవాడి ఆకలితో రాజకీయాలు చేశారని బొత్స అన్నారు. 'జన్మభూమి కమిటీలతో దళారులను ప్రోత్సహించావు. ఆకలితో రాజకీయాలు చేయడం ఏమిటీ? ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే, రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు చేస్తున్నాం.' అని మంత్రి బొత్స అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని మరింత పటిష్టంగా జగన్ అమలు చేస్తున్నారని తెలిపారు. పేద వాడి ఇంటికే వైద్యం వెళ్తుందని చెప్పారు. మనం ఎలా ఉన్నా మన పిల్లలు అభివృద్ధి చెందాలని పెద్దలు అనుకుంటున్నారు.. దాన్ని తాము నెరవేరుస్తున్నాం అన్నారు. 'రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినది చంద్రబాబే. అభివృద్ధి కోసం అప్పులు చేయడం ఏ ప్రభుత్వంలోనైనా జరుగుతుంది. సొంత పనుల కోసం ఎవరూ అప్పులు చేయర'ని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు దౌర్భాగ్యం తెలంగాణలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై మంత్రి బొత్స మాట్లాడుతూ.. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం దౌర్భాగ్యమన్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఇలాంటి వ్యవహారాలను దేవుడు కూడా క్షమించడని చెప్పారు. ఏపీలో పరీక్షల కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు.

# సంజయ్ కు హైకోర్టులో దక్కని ఊరట

**హైదరాబాద్:**

బండి సంజయ్ రిమాండ్ ను రద్దు చేయాలని బీజేపీ గురువారం నాడు తెలంగాణ హైకోర్టులో దాఖలుచేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. పిటిషన్‌పై విచారణ సమయంలో బండి సంజయ్ తరపున వాదించిన రామచంద్రరావు బండి సంజయ్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అసుల బండి సంజయ్‌పై ఉన్న అభియోగాలేమిటని న్యాయమూర్తి అడిగారు. పేపర్ లీకేజీ అనిచెప్పడంతో క్వశ్చన్ పేపర్ పబ్లిక్ డిమాండ్‌లోకి వచ్చాక లీకేజీ ఎలా అవుతుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లుగా తెలిపారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. అయితే వరుసగా మూడు రోజులుగా సెలవులు ఉన్నాయని బండి సంజయ్ తరపు న్యాయమూర్తి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు. టెన్త్ పేపర్ల లీకేజీకి కుట్ర పన్నారని పోలీసులు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారు. హన్మకొండ కోర్టులో హాజరు పరిచారు. రిమాండ్ రిపోర్టులో పేపర్ లీకేజీ కుట్ర పన్నారని అభియోగాలు నమోదు చేశారు. అయితే ఇదంతా రాజకీయ కుట్ర అని.. ఎంతో మంది ఫోన్లు చేస్తూ ఉంటారని అందులో కుట్ర ఉందని ఎలా అంటారని.. ఆయనతరపు న్యాయవాదులు కోర్టులో వాదించినా ప్రయోజనం లేకపోయింది. బండి సంజయ్ కు జడ్జి 14 రోజులు రిమాండ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆయనను కరీంనగర్ జైలుకు తరలించారు. అసలు టెన్త్ పేపర్ల లీక్ కుట్ర బండి సంజయ్ దేనని వరంగల్ సీపీ ఆరోపించారు. టెన్త్ పేపర్ లీక్ కేసు రిమాండ్ రిపోర్టులో బండి సంజయ్‌ను ఏ1గా చేర్చారు. ఏ2గా ప్రశాంత్, ఏ3గా మహేశ్, ఏ4గా మైనర్ బాలుడు, ఏ5గా మోతం శివగణేశ్, ఏ6గా పోగు సురేశ్, ఏ7గా పోగు శశాంక్, ఏ8గా దూలం శ్రీకాంత్, ఏ9గా పెరుమాండ్ల శార్మిక్, ఏ10గా పోతబోయిన వసంత్ పేర్లను చేర్చారు. బయటకు వచ్చిన పేపర్ ఫోటోను బండి సంజయ్ సహా ఈటల రాజేందర్ పీఏ, ఇతరలు చాలామందికి పంపారని సీపీ రంగనాథ్ చెప్పారు. పేపర్ ను ప్లాన్ ప్రకారమే షేర్ చేస్తున్నారని తెలిపారు.బండి సంజయ్ తమకు ఫోన్ ఇస్తే ఇంకా చాలా విషయాలు తెలుస్తాయని, కానీ ఆయన ఇవ్వడం లేదన్నారు సీపీ. బండి సంజయ్, ప్రశాంత్ మధ్య పలు కాల్స్, చాట్స్ జరిగినట్లుగా సీపీ తెలిపారు. బండి సంజయ్ డైరక్షన్ లోనే ఇదంతా జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర జరిగిందన్నారు. బండి సంజయ్ అరెస్టుపై లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చినట్లు సీపీ రంగనాథ్ తెలిపారు. ఈ కేసులో మొత్తం 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇందులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.నిందితుడు బూర ప్రశాంత్ గతంలో జర్నలిస్టుగా పనిచేశాడని, ప్రస్తుతం అతనికి ఏ మీడియా సంస్థతో సంబంధం లేదని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. బయటకు వచ్చిన పేపర్ ఫోటోను బండి సంజయ్ సహా ఈటల రాజేందర్ పీఏ, ఇతరలు చాలామందికి పంపారని సీపీ రంగనాథ్ చెప్పారు. పేపర్ ను ప్లాన్ ప్రకారమే షేర్ చేస్తున్నారని తెలిపారు. బండి సంజయ్ తమకు ఫోన్ ఇస్తే ఇంకా చాలా విషయాలు తెలుస్తాయని, కానీ ఆయన ఇవ్వడం లేదన్నారు. వెంటనే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు హైకోర్టు చాన్స్ ఇచ్చింది.

# బండి సంజయ్ అరెస్ట్‌పై రఘునందన్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్:**

టెన్త్ పేపరు లీకేజీలో బండి సంజయ్‌ను కుట్ర పూరితంగా ఇరికించారని ఆరోపించారు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు. పేపరు లీక్‌పై వరంగల్ సీపీ రెండు రోజుల్లో రెండు రకాలుగా చెప్పారని.. పూర్తిగా కట్టు కథలు అల్లారని విమర్శించారు బీజేపీ ఎమ్మెల్యే. రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలనుకున్న మాటలన్నీ సీపీ ద్వారా చెప్పించిందని.. సంజయ్‌పై కేసు వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు రఘునందన్. ఈ కేసులో కీలకంగా ఉన్న శివగణేష్ ఫోన్‌ను ఎందుకు సీజ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. శివగణేష్ ఫోన్ నుంచి ఎంత మంది ఎమ్మెల్యేలకు వాట్సాప్ వెళ్లిందో గుర్తించారా అని నిలదీశారు రఘునందన్‌రావు.బండి సంజయ్‌ను అరెస్ట్ చేసి వెంటనే విడుదల చేశామని కరీంనగర్ పోలీసులు లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంపైనా ఎమ్మెల్యే రఘునందన్‌రావు రియాక్ట్ అయ్యారు. అరెస్ట్ సమయంలో ఒక ఎంపీ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై విమర్శలు రావడంతో.. వెంటనే ప్లాన్ మార్చేసి సంజయ్‌ను కేసులో ఇరికించారని ఆరోపించారు రఘునందన్‌రావు. ఒకవేళ లోక్‌సభ స్పీకర్ కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చినట్టు భావిస్తే.. ఒక ఎంపీగా సంజయ్ తన హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటారని బీజేపీ ఎమ్మెల్యే చెప్పారు.కొందరు ఐపీఎస్ అధికారులు తనపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్పందించారు.

# ఫారెస్టు భూములలో అక్రమ తవ్వకాలు

## వైకాపా నేతలపై దేవినేని మండిపాటు

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా కొత్తూరు, తాడేపల్లి లో ఫారెస్ట్ అసైన్డ్ భూముల్లో అక్రమ తవ్వకాలను తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా పరిశీలించారు. దేవినేని మాట్లాడుతూ వైసీపీ నేతలు ఫారెస్ట్ భూములు పేద రైతుల వద్ద అసైన్డ్ భూములను బెదిరించి లాక్కుని అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదు అధికారులు ఫోన్లు ఎత్తలేదు దొంగలకు రాసి ఇచ్చేశారు దోచుకోమని అని ఆరోపించారు. పంచభూతాలను దోపిడీ చేస్తున్నారు వీళ్లను తరిమి తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది. పోలీసు రెవెన్యూ ఫారెస్ట్ ఇరిగేషన్ అన్ని శాఖలు మూసుకుని కూర్చున్నారు. వందల లారీలు ఆపిన, గ్రామస్తులు ఎన్నిసార్లు ఆపినా నో పోలీస్ .. కలెక్టర్, సబ్ కలెక్టర్ రావడానికి తీరికలేదు. విజయవాడలో మగధ లే అవుట్లో లక్షల ట్రిప్పులు పోశారు. బుడమేరు వంతెన కోసం పోసిన మట్టి పోలవరం కాలవ రక్షణ కట్టగా ఉన్న మట్టిని పందికొక్కుల దోచేశారు. దొంగలు దుష్టులు దరిద్రులు అశుద్ధం తినేవారు అంతా కలిసి దోపిడీ చేశారు ఈ దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తారు వీళ్ళని శిక్షించి జైల్లో పెట్టాలి. వెలగలేరు, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, షాబాద్, నైనవరం, సూరంపల్లి, నున్న, పాతపాడు కంద్రిక గ్రామాల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి బంధు వర్గం కడప జిల్లా అనుచరులు ఉన్నారు. ఇరిగేషన్ మంత్రి రాంబాబు అనుచరులు, చిత్తూరు జిల్లా మంత్రి అనుచరులు, ఎమ్మెల్యే బంధువులు వాళ్ళ అనుచరులు ఎమ్మెల్సీ అనుచరులు పక్క జిల్లా ఎంపీ అనుచరులు పందికొక్కుల్లా దోచుకు తింటున్నారు. స్పందనకు స్పందన లేదు ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు సామాజిక మాధ్యమాల ద్వారా పెట్టినా ఫలితం శూన్యం. కొండపల్లి అడవిని కొట్టేశారు బూడిద దోచుకు తింటున్నారు కోట్లు దండుకుంటున్నారు పోలవరం మట్టి అమ్ముకోవటమే కాకుండా పోలవరం గట్లను కూడా ప్రశ్నార్థకం చేశారని అన్నారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా దీనిని విచారణ చేస్తుంది. రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఎన్ని వందల పెనాల్టీలు పడతాయో మొత్తం ఖజానాకు రావాలి. ఎవరైతే దోపిడీ కార్యక్రమాలకు భాగస్వాములయ్యా అయ్యారో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి, ఎంపీ వారి అనుచరులు ఎవరైనా కానీ అందరూ శిక్షార్హులేనని అన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, గోవింద్ రెడ్డి



**బద్వేలు**

బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లి గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డీ,సీ గోవిందరెడ్డి దర్శించుకున్నారు ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి అడా చైర్మన్ సింగసాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైసీపీ స్టేట్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రాంరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మానవతా అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, వాకమల్ల నారాయణరెడ్డి, తో పాటు పలువురు వైకాపా నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాకమల రంగారెడ్డి పంగా చెన్న కృష్ణారెడ్డి తో పాటు పలువురు కమిటి సభ్యులు సాదర్వంగా ఆహ్వానం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాలవ పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు

# భక్తులను సదా రక్షించే ఆంజనేయస్వామి

శరణాగతివేడిన భక్తులను సదా రక్షించే అభయదాయకుడు ఆంజనేయ స్వామి అని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు రాము పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆంధ్ర భద్రాద్రి, శ్రీరామ నామ క్షేత్రం ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుని సహాయంతో సీత జాడను కనుగొనడం, లంకేశ్వరునితో రాముడు పోరాటం చేయడానికి సముద్రంపై వారధి కట్టడం, లక్ష్మణుడు మూర్ఛిల్లినప్పుడు సంజీవని పర్వతాన్ని తెచ్చి ప్రాణాల్ని రక్షించడం.. ఇలా అనేక సందర్భాలలో శ్రీ హనుమంతుడు సహకారం ఎంతో తోడ్పడిందని చైత్ర పౌర్ణమి రోజున శ్రీరాముడు హనుమంతునికి ఘనమైన సన్మానం చేసి ఆలింగనం చేసుకోవడంతో అప్పటినుండి హనుమాన్ విజయోత్సవంగా జరుపుకుంటున్నామనిఅన్నారు. ఆధ్యాత్మికవేత్త ఓదూరి వరలక్ష్మి మాట్లాడుతూ మహా పవిత్రమైన రామ నామ ప్రాశస్త్యాన్ని, పవిత్రతను లోకానికి హనుమంతుడు చాటారని అన్నారు. అన్నివేళలా పరుల హితం కోసం వినియోగించిన ఆంజనేయస్వామి ఎన్నటికీ చిరంజీవి అని వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. క్షేత్ర అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో , చల్ల నిరంజన్ , అడబాల రత్న ప్రసాద్ రేలంగి బాపిరాజు ,అడబాల సత్యనారాయణ, ముమ్మిడి కామరాజు, చౌదరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ పెట్రోలు బంక్ లో ఘరానా మోసం

**అల్లూరి సీతారామరాజు**

అరకులోయ మండల కేంద్రంలోని జీసీసీ పెట్రోల్ బంకు నిర్వాహకులు మోసాలకు పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలోని జీసీసీ పెట్రోల్ బంక్ లో ఓ వాహన దారుడు కేన్ లో మూడున్నర లీటర్ల పెట్రోల్ పొయించి ఇంటికి తీసుకొని వెళ్లాడు అయితే అనుమానం వచ్చి ఆ పెట్రోల్ ను రెండు లీటర్ల వాటర్ బాటిల్ లో పోసి కొలువగా అర లీటర్ పెట్రోల్ తక్కువగా ఉన్నట్టు గుర్తించి షాక్ కు గురయ్యానని తెలిపాడు పెట్రోల్ కొలతలో బంకు నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నట్లు వాహన చోదకులు ఆరోపిస్తున్నారు ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారు జీసీసీ అధికారులు పర్యవేక్షణ లోపంతో నే ఇలా అక్రమాలకు పాల్పడు తున్నారని వాహన దారులు ఆరోపణలు గుప్పి స్తున్నారు బంకు ఇన్చార్జి వివరణ కోరగా స్టాఫ్ ని అడిగి తెలుసుకొని చెబుతానని పెట్రోల్ కొట్టించేటప్పుడు వాహన చోదకులు రీడింగ్ చూసుకోవాలన్నారు అనుమానం వచ్చిన వెంటనే బంక్ వద్ద నే కొలవాలని ఇంటికి తీసుకొని వెళ్ళి కొలిచి పెట్రోల్ తక్కువగా ఉందని చెప్పడం సరికాదన్నారు ఇప్పటికైన సంబంధింత అధికారులు స్పందించి మోసాలకు పాల్పడనివ్వకుండా అరికట్టే భాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు వాహన చోదకులు కోరుతున్నారు.

# 'దసరా'ను బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు

## 'దసరా బ్లాక్ బస్టర్ దావత్' ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని మాసియస్ట్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'దసరా' మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. కీర్తి సురేష్ కథానాయికగా, నూతన దర్శకుడు శ్రీకాంత్ ఒదెల దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రానికి అన్ని వర్గాల ప్రేక్షకులని నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. బాక్సాఫీసు వద్ద ప్రభంజనం సృష్టిస్తోన్న దసరా సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతున్ననేపథ్యంలో కరీంనగర్ లో 'దసరా బ్లాక్ బస్టర్ దావత్' ఈవెంట్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించిన దసరా దర్శకుడు శ్రీకాంత్ ఒదెలకు బిఎండబ్ల్యు కారుని బహుకరించారు నిర్మాత సుధాకర్ చెరుకూరి. అలాగే దసరా యూనిట్ సభ్యులందరికీ పది గ్రాముల గోల్డ్ కాయిన్స్ ని కానుకగా ఇచ్చారు.

దసరా బ్లాక్ బస్టర్ దావత్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. దసరా సినిమాని ఇంతపెద్ద బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సినిమా ఇంకా మొదలుకాకముందు "నాని అన్న లాంటి యాక్టర్ కి వంద కోట్ల పోస్టర్ చూడాలని కోరికగా వుంది"అని శ్రీకాంత్, మా కో డైరెక్టర్ వినయ్ తో అన్నాడు. ఆ కోరిక ఈ వేదికపై తీరింది. ఈ వేడుక కరీంనగర్ లో జరగడం మా అందరికీ మెమరబుల్. దసరాని థియేటర్ లో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేము చూశాం. మా కడుపునిండిపోయింది. నేను నాకు తోచింది మనసుకు నచ్చింది చేస్తూ వచ్చాను. ఈ ప్రోసస్ లో నిరాశ పరిచిన వారు కూడా కొంతమంది వుంటారు. కానీ బలంగా నమ్మి మనస్ఫూర్తిగా దిగిపోయేవాడిని. నేను అలా దిగిపోయిన ప్రతిసారి మీరు సపోర్ట్, విజయాలు ఇచ్చి ఇంత గొప్పగా ప్రోత్సహిస్తుంటే ఆ నమ్మకం పదింతలైపోయింది. మీ అందరికీ కలలు వుంటాయి. మీరు నమ్మితే బలంగా దిగండి. వెనక్కి లాగే వాళ్ళ కోసం పట్టించుకోవద్దు. ప్రాణం పెట్టి పని చేయండి. మీ కలలు తప్పకుండా నెరవేరుతాయి. మీడియా, సోషల్ మీడియాలో ఒక కొత్త సినిమా విడుదలౌతుంటే ఇది బాగా ఆడితే బావుటుందని అనుకునే వారి కంటే, ఇది ఆడదని అనే వాళ్ళే ఎక్కువ వున్నారు. వాళ్ళందరిది తప్పు అని నిరూపించాలి. ఈ నెగిటివిటీ అనే చెడు మీద ఈ రోజు మంచి గెలిచింది. మన దసరా అనే మంచి గెలిచింది. దసరా అంటేనే చెడు మీద మంచి గెలవడం. ఈ రోజు ఆ వేడుక కరీంనగర్ లో జరుపుకుంటున్నాం. ఈ గెలుపు శ్రీకాంత్ ఓదెలది, సుధాకర్ చెరుకూరిది, సంతోష్ నారాయణది, నవీన్ నూలిది, అవినాస్ ది, దసరా టీంలో పని చేసిన అందరిదీ, ఈ గెలుపు ప్రేక్షకులందరిది. మీరంతా ఇంత గొప్పగా ఆదరించకపోయి వుంటే మేము పెట్టిన కష్టానికి ఫలితం వుండేది కాదు. మరోసారి ప్రేక్షకులందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. దసరా ఎప్పటికీ గుర్తుపెట్టుకునే విజయం. మా టీంని సపోర్ట్ చేయడానికి వచ్చిన మంత్రి గంగులకమలాకర్ గారికి కృతజ్ఞతలు. దసరాకి ఇండస్ట్రీ నుంచి కూడా చాలా మంది సపోర్ట్ చేశారు. మహేష్ బాబు గారు, ప్రభాస్ అన్న, రాజమౌళి గారు, సుకుమార్ గారు.. ఇలా ఇండస్ట్రీలో ఎంతో మంది దసరా గురించి గొప్పగా పోస్టులు పెట్టి మీ అందరికీ రీచ్ అయ్యేలా చేశారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. మరోసారి ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు" తెలిపారు.




మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెలని ఇదివరకే కలిశాను. తను చాలా ప్రతిభావంతుడు. దసరాని చాల గొప్పగా తీశాడు. నాని దసరాతో మా తెలంగాణ బిడ్డగా మారిపోయాడు. తెలంగాణ ఎంతో మంది కళాకారులకు నిలయం. భవిష్యత్ లో మరింత మంది తెలంగాణ నుంచి గొప్ప కళాకారులు వస్తారు. నిర్మాత సుధాకర్ తెలంగాణ సంస్కృతి మీద గొప్ప సినిమా తీశారు. దసరా యూనిట్ సభ్యులందరికీ శుభాకాంక్షలు" తెలిపారు.

దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ.. దసరాని ఇంతపెద్ద హిట్ చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. ఈ వేడుకకు వచ్చిన మంత్రి గంగుల కమలాకర్ గారికి కృతజ్ఞతలు" తెలిపారు

దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ దసరాని ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంత పెద్ద సినిమాలో అవకాశం ఇచ్చిన నాని గారికి దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. తెరపై సూరి పాత్రని ఎంతగానో ప్రేమిస్తున్నారు. మీ ప్రేమ ఆదరణకు కృతజ్ఞతలు" తెలిపారు. ఈ వేడుకలో కాసర్లశ్యామ్, దసరా గ్యాంగ్, దసరా టీం సభ్యులు పాల్గొన్నారు.

## వెట్రిమారన్ విడుతలై ఏప్రిల్ 15న రిలీజ్



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ యొక్క "గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్" ద్వారా తమిళ చిత్రం "విడుతలై పార్ట్ 1" తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ తో పాటు దర్శకుడు వెట్రిమారన్ ను కలిసి తెలియజేసారు. ఈరోజు మేకర్స్ ఈ సినిమా టైటిల్‌తో పాటు విడుదల తేదీని కూడా ప్రకటించారు. తెలుగులో విడుతలై పార్ట్ 1 పేరుతో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.

వెట్రిమారన్ రచన మరియు దర్శకత్వం వహించిన చిత్రం "విడుతలై పార్ట్ 1". ఈ చిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్ (విజయ్ సేతుపతి) మరియు 'ఆపరేషన్ ఘోస్ట్ హంట్' కింద అతన్ని పట్టుకోవడానికి ప్రయత్నాల చేస్తున్న పోలీసు అధికారుల చుట్టూ తిరుగుతుంది. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతం మీనన్, రాజీవ్ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రం మార్చి 31న ప్రపంచవ్యాప్తంగా విడుదలై విమర్శకుల ప్రశంసలను అందుకుంది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించగా, ఆర్ వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రం ఏప్రిల్ 15న న "గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్" ద్వారా తెలుగులో విడుదలకానుంది,






Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950